RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 274 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 29-4-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 274 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 29-4-2026 | పేజీలు : 8 | రూ: 2/-



# విశాఖలో గూగుల్ ఏఐ హబ్..

- చంద్రబాబు, అశ్వినీ వైష్ణవ్ చేతుల మీదుగా శంకుస్థాపన
- విశాఖలో గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ కు శంకుస్థాపన
- 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు
- అదానీ, ఎయిర్‌టెల్ భాగస్వామ్యంతో హైపర్ స్కేల్ డేటా సెంటర్
- పాల్గొన్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, రామ్మోహన్ నాయుడు
- ప్రాజెక్ట్ కోసం 600 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం
- గూగుల్ రాక ఓ గేమ్ ఛేంజర్: చంద్రబాబు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్**

ఏపీలో టెక్నాలజీ రంగంలో మరో భారీ పెట్టుబడికి అడుగుపడింది. విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేయనున్న క్లౌడ్ ఏఐ హబ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అదానీ కనెక్స్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా భాగస్వామ్యంతో గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును చేపడుతోంది. విశాఖ జిల్లా తర్లువాడలో 1 గిగావాట్ సామర్థ్యంతో ఈ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించనున్నారు. ఈ మెగా ప్రాజెక్ట్ కోసం తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 600 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గూగుల్ ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించి అక్కడి టెక్నాలజీలను పరిశీలించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇంఛార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ భరత్ పాల్గొన్నారు. గూగుల్ గ్లోబల్ ఇన్ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, భారతీ ఎంటర్‌ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ ప్రతినిధి జీత్ అదానీ, హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, గూగుల్ ఇండియా ప్రతినిధి ప్రీతి

తరువాయి 2లో..

# వ్యవసాయ, అక్వా ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైళ్లు అవసరం

- ఈస్ట్- వెస్ట్ రైల్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయండి
- రైల్వే శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పోర్టుల కనెక్టివిటీకి ప్రథమ ప్రాధాన్యత- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
- దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం సందర్శించిన సీఎం, రైల్వే మంత్రి




**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

ఆంధ్రప్రదేశ్ నుంచి వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను రవాణా చేసేందుకు ప్రత్యేక కంటైనర్ రీఫర్ రైళ్లు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైల్వే శాఖను కోరారు. ఏపీని లాజిస్టిక్స్ హబ్ గా



తీర్చిదిద్దేందుకు అవసరమైన రైలు కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం రైల్వే మంత్రితో కలిసి దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కొత్త రైల్వే జోన్ కార్యకలాపాలు, ఏపీ లో రైల్వే ప్రాజెక్టుల పురోగతి పై ముఖ్యమంత్రి, రైల్వే మంత్రి కలిసి చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధి, కార్యకలాపాలు సహా, ఏపీ లోని రైల్వే ప్రాజెక్టుల పై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2026 జూన్ 1 తేదీ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించేలా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు వెల్లడించారు. నూతనం గా ఏర్పాటు అవుతున్న

తరువాయి 2లో..


# కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కట్టుబడి ఉన్నామన్న మోదీ

పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రయత్నించామని వెల్లడి

కాంగ్రెస్, ఎస్పీ, తృణమూల్ వంటి

నీచ రాజకీయం వల్ల చట్టం అమల్లోకి రాలేదని విమర్శ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదాన్ని అడ్డుకున్నారని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), తృణమూల్ కాంగ్రెస్,

తరువాయి 2లో..

# భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది

- మన భవిష్యత్ నిర్మించడానికి వైజాగ్ సిద్ధంగా ఉంది
- 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖను తీర్చిదిద్దుతాం
- పదేళ్లలోనే విశాఖ శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది
- అద్భుతమైన ప్రయాణానికి ఇది ఆరంభం మాత్రమే
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం
- విశాఖ నోవాటెల్ హోటల్ లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'భారతదేశ ఏఐ కారిడార్ ను ఉమ్మడిగా నిర్మించడం అనే అంశంపై గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్ లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ కు ఇది కీలకమైన మలుపు. విశాఖపట్నం.. మనం ప్రేమగా వైజాగ్ అని పిలిచే ఈ నగరం సాధారణ నగరం కాదు. దశాబ్దాలుగా ఇది భారతదేశానికి ఒక గేట్ వేలా పనిచేస్తోంది. భారతదేశంలోని ఖనిజ సంపదను ప్రపంచానికి అనుసంధానించింది. ఈ నగరం ఉక్కుతో నిర్మితమైంది. కానీ ఈ రోజు మనం విశాఖ పునాదులను ఏఐ విప్లవంపై నిర్మించబోతున్నాం. విశాఖ మన దేశ భవిష్యత్తును నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను.

**విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతుంది**

మనం ఈ రోజు ఒక చరిత్రాత్మక మలుపు

తరువాయి 2లో..




## యుద్ధంలో ఇరుక్కున్న అమెరికా

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికాకు ఊహించిన దానికంటే ఎక్కువ నష్టమే వాటిల్లుతోంది. ఇప్పటికే అగ్రరాజ్య క్షిపణి నిల్వలు భారీగా కరిగిపోతున్నాయి. మరోవైపు, ఇతర ప్రాంతాల్లో మోహరించిన సైన్యాన్ని పశ్చిమాసియాకు తరలిస్తుండటంతో అమెరికాకు కొత్త ముప్పులు పొంచిఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తైవాన్ ఆక్రమణపై చైనా కన్నేసిన వేళ.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని అమెరికా సైనిక సామర్థ్యాలను పశ్చిమాసియాలో వృథా చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయాన్ని అమెరికా ఇండో-పసిఫిక్ కమాండర్

తరువాయి 2లో..

# ఆ వాహనాలకు భవిష్యత్తు లేదు

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్**

డీజిల్, పెట్రోల్ వాహనాలకు భవిష్యత్తు లేదని, శిలాజ ఇంధన ఆధారిత రవాణా నుంచి త్వరగా బయటపడాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం జరిగిన బస్ వరల్డ్ ఇండియా 2026 కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మన దేశంలో ప్రజారవాణా వ్యవస్థలో శిలాజ



తరువాయి 2లో..

# ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవాలి


*ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక*

*పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని వ్యాఖ్య*

*ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్న రాజ్‌నాథ్ సింగ్*

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వెనుకాడకూడదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోక



తరువాయి 2లో..

## ఎడిటోరియల్

### మంతనాలు మొదలయ్యాయి..

# బీ అలర్ట్..!

రాజకీయాల్లో ఎవరు ఎప్పుడు ఎలాంటి అడుగులు వేస్తారు అనేది ఎవరు ఊహించలేరు. ఈరోజు మిత్రుడుగా ఉన్న నాయకుడు రేపు శత్రువుగా మారొచ్చు. ఈరోజు శత్రువుగా ఉన్న నాయకుడు రేపు మిత్రుడుగా కూడా మారొచ్చు. అవసరం – అవకాశం అనే రెండు పట్టాల మీద నడిచే రాజకీయాలు ఎప్పుడు ఎలాంటి మార్పునైనా సంతరించుకుంటాయి. అలాంటి పరిణామాలే రాష్ట్రంలో తెరచాటున జరుగుతున్నాయి అనేది రాజకీయ వర్గాల్లో జోరుగా జరుగుతున్న చర్చ. ప్రస్తుతం పలు నియోజకవర్గాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు ఒకంత ఇబ్బందికర పరిస్తితిని ఎదుర్కొంటున్నామని స్వయంగా చెబుతున్నారు. ఈ నియోజకవర్గాలు అటు రాయలసీమ ఇటు ఉత్తరాంధ్ర, కోస్తాలో కూడా దాదాపు పది నుంచి 12 వరకు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్చార్జీలకు మధ్య మంత్రులు, ఎమ్మెల్యేలకు మధ్య తీవ్ర వివాదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో అయితే ఎమ్మెల్యేలు ఏకంగా రోడ్డు ఎక్కుతున్నారు. మీడియా ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం పైన పార్టీ పైన విమర్శలు కూడా చేస్తున్నారు. వీరి విషయాన్ని పార్టీ నేతలు కొందరు పట్టించుకుంటున్నారు. మరికొందరు పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో ఆధిపత్య రాజకీయాలతో నలిగిపోతున్న కొంతమంది ఎమ్మెల్యేలు తెరచాటున తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు... అనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. ఇలాంటి వారు వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మారే అవకాశం ఉందని తెలుస్తోంది. అది ప్రత్యామ్నాయ పార్టీగా ఉన్న వైసీపీ నే అన్నది బహిరంగ రహస్యం. ఘర్ వాపసీ మంత్రాన్ని అనుసరిస్తున్న వైసిపి కూడా పోయిన నాయకులను తెచ్చి చేర్చుకునేందుకు సిద్ధంగానే ఉండడం, ప్రస్తుతం అధికార పార్టీల్లో ఉన్న అంతర్గత కుమ్ములాటలు నాయకులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో ఏ క్షణాన ఏమైనా జరగచ్చున్నది రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న మాట. ఈ క్రమంలో రాయలసీమలో నాలుగు నియోజకవర్గాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాలో రెండు నియోజకవర్గాలు, గోదావరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు, ఉత్తరాంధ్రలో మూడు నియోజకవర్గాలలో మార్పు తథ్యమని తెలుస్తోంది. ఏం జరుగుతుందనేది చూడాలి.

## మండలంలో పెట్రోల్ డీజిల్ కొరతకు నివారణకు చర్యలు...ఎమ్మార్వో...

**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 28**

డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండలం లోని అన్ని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక వీఆర్‌వోలను పెట్రోల్ బంకుల వద్ద నియమించి నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సరఫరాను నిరంతరం కొనసాగించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మండలంలో అంతర్వేది పాలెం, టెకిషెట్టిపాలెం ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల ద్వారా వీఆర్‌వోల పర్యవేక్షణలో డీజిల్, పెట్రోల్ అమ్మకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా రైతులకు ప్రాధాన్యత ఇచ్చి వారికి అవసరమైన ఇంధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామరాజు, విఆర్ఓ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో గూగుల్ ఏఐ హబ్..

లొబానా తదితరులు హాజరయ్యారు. ఈ ప్రాజెక్టుతో విశాఖ నగరం గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో కీలక స్థానం సంపాదించనుంది.

**గూగుల్ రాక ఓ గేమ్ ఛేంజర్: చంద్రబాబు**

గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. "టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తర్లువాడ పేరు మార్మోగుతుంది. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. భారతదేశానికి ఏపీ అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయి. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం" అని చంద్రబాబు అన్నారు.

# వ్యవసాయ, అక్వా ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైళ్లు అవసరం




దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో మరికొన్ని రైల్వే సెక్షన్లు విలీనం చేస్తూ కొన్ని పాలనా పరమైన మార్పులు చేయాలని సీఎం తెలిపారు. ఏపీ రాష్ట్ర పరిధిలోకి వచ్చే అరకు – కొత్తవలస సెక్షన్, కర్నూలు – డోన్ లను కొత్త జోన్ లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. రైల్ రూట్ డెన్సిటీ లేని కారణంగా లాజిస్టిక్స్ హబ్ గా మారాలని ఏపీ నిర్దేశించుకున్న లక్ష్యాలకు ఇబ్బంది కలుగుతున్నట్టు వివరించారు. రాయలసీమ లోని వివిధ ప్రాంతాలను అనుసంధానిస్తూ నూతన రైల్వే మార్గాలను వేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రస్తుతం ఉన్న పోర్టులు సహా కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులకు కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. చత్తీస్ ఘడ్, ఒడిశా, తెలంగాణా, మహారాష్ట్రలోని నాగ్ పూర్, మధ్య ప్రదేశ్ లోని ఇటార్సీ, కర్ణాటకలోని బళ్లారీ, బెంగుళూరు తదితర ప్రాంతాల నుంచి ఈ పోర్టులకు కార్గో రవాణా చేసేలా హింటర్ ల్యాండ్ ను రైల్వే ద్వారా అనుసంధానించాలన్నారు.

ఓడరేవుల అనుసంధానం: రైల్వే మంత్రి

ఆంధ్రప్రదేశ్లోని ఓడరేవులను అనుసంధానించేలా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏపీ లో పురోగతిలో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, ప్రతిపాదిత నూతన మార్గాలు, పనుల గురించి ముఖ్యమంత్రికి ఆయన స్వయంగా వివరించారు. ఈ సమీక్షకు రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ఏపీ రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణ బాబు, విష్ణు కుమార్ రాజు తదితరులు హాజరయ్యారు.

# భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది





వద్ద ఉన్నాం. ప్రపంచం రోజురోజుకీ మారుతోంది. ప్రపంచం భారీ పరిశ్రమల నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వైపు, తయారీ నుంచి మెషిన్ ఇంటెలిజెన్స్ వైపు మారుతోంది. ఈ ప్రయాణంలో వైజాగ్ మళ్లీ అభివృద్ధి చెందుతోంది. గూగుల్ ఏఐ హబ్ ప్రారంభంతో ఈ మార్పును మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో పాటు ఒక గిగా వాట్ డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఏర్పాటుకానుంది. ఇది సాధారణ వృద్ధి కాదు, భారీస్థాయి అభివృద్ధి. మొదటిసారి వైజాగ్ లో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటుకానున్నాయి. కనెక్టివిటీ విషయంలో మనం ఇతర రాష్ట్రాలతో పోటీ పడతాం. ఒకప్పుడు పోర్టులు ఈ నగరాన్ని ప్రపంచంతో కలిపినట్లే, ఈ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు డిజిటల్‌గా ప్రపంచంతో అనుసంధానం చేస్తాయి.

**అద్భుతమైన ప్రయాణానికి ఇది ఆరంభం**

ప్రపంచవ్యాప్తంగా వర్జీనియా నుంచి డబ్లిన్ వరకు డేటా సెంటర్ల ప్రభావాన్ని మనం చూశాం. కాబట్టి ఈ పెట్టుబడిని కేవలం 15 బిలియన్ డాలర్లుగా చూడకండి. ఇది ఒక బలమైన ఎకోసిస్టమ్‌కు పెట్టుబడి. ఒక అద్భుతమైన ప్రయాణానికి ఆరంభం. ఈ పెట్టుబడి వల్ల విశాఖపట్నంలో సుమారు 2 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వస్తాయి. నూతన పరిశ్రమలు కూడా ఈ ఎకోసిస్టమ్ చుట్టూ అభివృద్ధి చెందుతాయి. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. ఇది ఆర్థిక అభివృద్ధికి ఒక మల్టిప్లయర్. డేటా, సంఖ్యలకంటే ఎక్కువగా వైజాగ్‌కు ఉన్న మరో బలం.. ఇక్కడి శక్తి, ప్రతిభ, ఆత్మవిశ్వాసం. 2014లో అతిపెద్ద తుఫాను విశాఖను తాకింది. చెట్లు అన్నీ నేలకూలిపోయాయి. కానీ 48 గంటల్లోనే ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని నవ్వుతూ ఆహ్వానించారు. ఇది ఈ నగర ప్రజల స్థైర్యానికి నిదర్శనం. దీపావళి సమయంలో అగ్నిప్రమాదాల నివారణకు టపాసులు కాల్చవద్దని చంద్రబాబు గారు పిలుపునిస్తే ఒక్కరు కూడా వాటి జోలికి వెళ్లలేదు. అదే వైజాగ్ స్ఫూర్తి, బాధ్యత. ఇది యువత ఆశయాలు కలిగిన నగరం. ఇక్కడ సృజనాత్మకత సహజం. జీవితం, పని సమతుల్యంగా ఉన్న నగరం ఇది. ఇవన్నీ వైజాగ్ ను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి.

**2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖను తీర్చిదిద్దుతాం..:** 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థికవ్యవస్థగా విశాఖ ఎకనమిక్ రీజియన్ ను తీర్చిదిద్దాలనేది ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ సంస్థతో గ్రీన్ స్టీల్ సిటీకి శంకుస్థాపన చేశాం. అదేవిధంగా ఏఐ, డేటా, ఫార్మా, మెడికల్ డివైసెస్ రంగాల్లో భారీ అభివృద్ధి జరుగుతోంది. ఈ ప్రాంతం కృత్రిమ మేధ(ఏఐ), క్లీన్ ఎనర్జీ, మెడికల్ తయారీ, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్‌కు కేంద్రంగా మారబోతోంది. హైదరాబాద్ అభివృద్ధిని మనం అందరం చూశాం. ఒకప్పుడు సైబర్ టవర్స్ నిర్మాణానికి చంద్రబాబు సంకల్పించినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని విమర్శించారు. కానీ స్పష్టమైన విజన్, పట్టుదలతో అది సాధ్యమైంది. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని.. విశాఖలో వచ్చే 10 పదేళ్లలోనే సాధించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. మా విధానం సింపుల్ గా ఉన్నా శక్తివంతమైంది. విస్తృతి, సమగ్రత, స్వయం సమృద్ధి. పెట్టుబడులు ఆకర్షించడం మాత్రమే కాదు.. మొత్తం పరిశ్రమలను స్థాపించడం మా లక్ష్యం. గూగుల్ మాపై నమ్మకం ఉంచి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడం గొప్ప విషయం. ఇది ఇప్పుడు మీ ప్రాజెక్ట్ మాత్రమే కాదు..మన అందరి ప్రాజెక్ట్. మేం ఎంవోయూలపై కాకుండా షేక్ హ్యాండ్ లపై నమ్మకం ఉంచుతాం. ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వచ్చాయి.

**20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం**

ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రం. మేం చాలా కసితో ఉన్నాం. మమ్మల్ని ఒక స్టార్టప్‌లా చూడండి. చరిత్రలో నాలుగుసార్లు రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాల్సి వచ్చింది. మొదట మద్రాస్ లో భాగంగా ఉన్నాం. తర్వాత కర్నూలు రాజధానిగా ఉన్నాం. కొన్నేళ్ల తర్వాత తెలంగాణ, ఏపీ విడిపోయాయి. అందరం కలిసి ఆనాడు హైదరాబాద్ ను అభివృద్ధి చేసుకున్నాం. తర్వాత విడిపోయాం. మాకు ఉన్న కసి, సంకల్ప బలం మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది. అందరితో కలిసి మేం చరిత్ర సృష్టించానుకుంటున్నాం. మా కేబినెట్ లో 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. శాసనసభ్యుల్లో సగం మంది మొదటిసారిగా ఎన్నికైన వారు. మేం అందరం ఉత్సాహంతో, కసితో పనిచేస్తున్నాం. పెట్టుబడిదారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం. ఏపీ, వైజాగ్ లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే తో పాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి

డీఎంకే వంటి ప్రతిపక్ష పార్టీలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని తెలిపారు. కాంగ్రెస్, ఎస్పీ, తృణమూల్ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయం వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని విమర్శించారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీ, పార్లమెంటులకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని వ్యాఖ్యానించారు. అందుకే నాలుగు దశాబ్దాలుగా ఈ బిల్లును అడ్డుకున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడమే కాకుండా, తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని మండిపడ్డారు. లోక్ సభ, శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహాయజ్ఞం ప్రారంభించడానికి సిద్ధమవుతున్నామని ఆయన అన్నారు. మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని అన్నారు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని, సాధారణ మహిళలు పార్లమెంటుకు, అసెంబ్లీకి రావడానికి తెచ్చిందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం మహిళలు కేవలం కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు.

### ముందుకెళ్తే చైనా.. వెనక్కొస్తే ఇరాన్

అడ్మిరల్ శామ్యూల్ జె పాపారో వెల్లడించారు. ఇటీవల యూఎస్ కాంగ్రెషనల్ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీ విచారణకు హాజరైన శామ్యూల్.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. పసిఫిక్ మహాసముద్రంలో చైనా నుంచి పొంచిఉన్న ముప్పు గురించి ఆందోళన వ్యక్తంచేశారు. భవిష్యత్తులో చైనాతో యుద్ధం ఎదురైతే.. క్షిపణుల అవసరం ఎక్కువగా ఉంటుందని శామ్యూల్ తెలిపారు. కానీ, ఇప్పుడు ఇరాన్‌తో యుద్ధం కారణంగా క్షిపణి నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయన్నారు. చైనా వద్ద పెద్ద సంఖ్యలో క్షిపణి నిల్వలు ఉన్నాయి. తైవాన్ విషయంలో అగ్రరాజ్యంతో ఉద్రిక్తతలు రాజుకుంటే.. ఆసియా–పసిఫిక్ ప్రాంతంలోని అమెరికా, దాని మిత్ర దేశాల స్థావరాలను బీజింగ్ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న విషయాన్ని అగ్రరాజ్య కమాండర్ గుర్తుచేశారు. ఇక, ఇదే విచారణలో డెమోక్రటిక్ సెనెటర్ రిచర్డ్ బ్లూమెంథల్ మాట్లాడుతూ.. "ఇరాన్‌తో యుద్ధం మన సైనిక సామర్థ్యాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు కన్పిస్తోంది. ఇప్పటికే జపాన్‌లోని యూఎస్ మెరైన్ కోర్ యూనిట్‌ను పశ్చిమాసియాకు తరలించారు. అమెరికా యుద్ధ విమానవాహక నౌక అబ్రహం లింకన్ కూడా పశ్చిమాసియాలోనే విధులు నిర్వర్తిస్తోంది. ఇవన్నీ ఇండో–పసిఫిక్ ప్రాంతంలో అమెరికాకు ఆందోళన కలిగించే అంశాలే" అని పేర్కొన్నారు.

**రోజుకు బిలియన్ డాలర్లు..**

ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా సైనిక వ్యయం నానాటికీ పెరుగుతోంది. టెహ్రాన్‌ను ఎదుర్కొనేందుకు అగ్రరాజ్యం రోజుకు ఓ బిలియన్ డాలర్ల మేర వెచ్చిస్తోన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. దీనిపై స్వదేశంలోనూ పెద్దఎత్తున వ్యతిరేకత ఎదురవుతోంది. పశ్చిమాసియాలో యుద్ధం నుంచి అమెరికా ఉన్నట్టుండి వెనక్కి తగ్గే అవకాశం కన్పించట్లేదు. దీంతో తాను సృష్టించిన యుద్ధంలో.. తానే ఇరుక్కొన్నట్లయ్యింది అగ్రరాజ్యం పరిస్థితి..!

### ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవాలి

తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత సంవత్సరం జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని అన్నారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి, ఉగ్రవాదులు ఎక్కడున్నా తప్పించుకోలేరని నిరూపించిందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచానికి ప్రధాన సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ మద్దతుతో జరిగి సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా కోరారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ ముందుండాలని కోరారు. గత కొన్నేళ్లుగా జరుగుతున్న వరుస ఘర్షణల కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఇటీవలి యుద్ధాలను ఉద్దేశించి అన్నారు.

### ఆ వాహనాలకు భవిష్యత్తు లేదు

ఇంధనాలకు భవిష్యత్తు లేదని అన్నారు. హైడ్రోజన్, ఇథనాల్, సీఎన్జీ, ఎల్ఎన్జీ, ఎలక్ట్రిక్ వాహనాల వైపు మారాలని సూచించారు. భౌగోళిక రాజకీయ అస్థిరతల కారణంగా చమురు సరఫరా గొలుసులో ఆందోళనలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ప్రత్యామ్నాయం చూడాలనే చర్చ సాగుతోంది. ఇలాంటి తరుణంలో గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. బయోఫ్యూయల్ వంటి స్వదేశీ, స్వచ్ఛమైన ఇంధనాల వైపు మళ్లడం తప్పనిసరి అన్నారు. రవాణా రంగం తక్కువ ఖర్చుతో కూడిన, కాలుష్యరహిత, స్వదేశీ పరిష్కారాలపై దృష్టి సారించాలని సూచించారు. ఖర్చు తగ్గించుకోవడానికి భద్రత, నాణ్యత విషయాల్లో రాజీపడకూడదని బస్సుల తయారీదారులను ఉద్దేశించి సూచించారు. ప్రజలు ఇప్పుడు చౌక వాహనం కంటే సురక్షితమైన, మెరుగైన వాహనానికే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో బస్సుల తయారీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి వెయ్యి మంది కోసం ఎనిమిది బస్సులు ఉంటే, మన దేశంలో కేవలం రెండు ఉన్నాయని అన్నారు. రాబోయే మూడేళ్లలో ఎలక్ట్రిక్ బస్సుల అవసరం 1.5 లక్షల యూనిట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

# మే 5న సౌత్ జోన్ లో బహిరంగ వేలం నిర్వహణ

**- సౌత్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు**



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28:**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సౌత్ జోన్ లో షాపు రూములు, రెండు కళ్యాణ మండపం, మూడు మార్కెట్ల కు లీజు గజిటు నోటిఫికేషన్ నెంబర్ 18/2026 నందలి నిబంధనలు ప్రకారం అత్యవసర షార్ట్ నోటీసు 17.03.2026 ద్వారా ఇచ్చిన షరతులకు లోబడి అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పరిమితికి గుత్తకిచ్చుటకుగాను మే 5న తేది ఉ.గం.11.00 లకు సౌత్ జోన్ కార్యాలయం నందు బహిరంగ వేలం పాట జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలతో నిర్వహించడం జరుగునని సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వాణిజ్య సముదాయాములకు, కళ్యాణ మండపములకు, మార్కెట్ల లకు 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు తేదీ 05-05-2026 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు సౌత్ జోన్ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

# హుదుద్ తుఫాను బాధితులకు ఇంకా పూర్తి కాని గృహాలు




**అల్లూరి జిల్లా, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :28**

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వేలి మండలం మాదల పంచాయతీ పరిధిలోని రక్తకండి మరియు దోమలజోరు గ్రామాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం మంగళవారం సందర్శించారు. 2014లో సంభవించిన హుదుద్ తుఫాను కారణంగా కొండచరియలు విరిగిపడి అనేక కుటుంబాలు తమ నివాసాలను కోల్పోయాయి. ఆ సమయంలో అత్యవసరంగా ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ, అవి ఇప్పటివరకు పూర్తికాక మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో ఈ రెండు గ్రామాల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా కిల్లో సాయిరాం గ్రామాల్లో పర్యటించి, ఇళ్ల నిర్మాణ పనులకు బాధ్యత వహించిన కాంట్రాక్టరు, గ్రామస్థులు, సంబంధిత శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారుల నుంచి వివరాలు సేకరించారు. దోమలజోరు గ్రామానికి వెళ్లే రహదారి కూడా ఇంకా పూర్తికాకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికీ డోలీల ద్వారానే రోగులను తరలించే పరిస్థితి నెలకొని ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి, రహదారి మరియు ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కిల్లో సాయిరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది, ఉప ఇంజినీరు, ఆరోగ్య శాఖ అధికారి వైకుంఠరావు, స్థానిక పంచాయతీ సర్పంచ్ వంతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదల పంచాయితీ వివిధ గ్రామాల సమస్య పరిష్కరించాలి

**ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబెర్ సాయిరామ్ కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు, గ్రామస్తులు**



**అరకు, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

అల్లూరిసీతరామరాజు జిల్లా అరకువ్యాలీ మండలం, మాదల గ్రామ పంచాయితీ దోమలజోరు, రక్తకండి గ్రామలలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్ కిల్లో సాయిరామ్ కు దోమలజోరు రక్తకండి గ్రామంలో తాగునీటి తీవ్రమైన సమస్యల ఎదుర్కొంటున్నారు,మోడల్ కొలని, దోమలజోరు నుండి కమలతోట రోడ్డు పూర్తి చేయాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు, చేయడం జరిగింది సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ మాజీ సర్పంచ్ వి శ్రీనివాసరావు, గిరిజన సంఘం నాయకులు రమేష్,అప్పన్న గోపాల్ హౌసింగ్ ఏఈ అధికారులు సచివాలయ అధికారులు గ్రామస్తులు మహిళలు పాల్గోన్నారు.

# విశాఖలో డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయండి

## డెల్టా ప్రెసిడెంట్ బెంజిమన్ లిన్ తో మంత్రి లోకేష్ భేటీ

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రెసిడెంట్ బెంజిమన్ లిన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇన్నోవేషన్, ఆర్‌డడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫెసిలిటీ "స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్" సాఫ్ట్‌వేర్, డేటా సెంటర్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్‌లు, ఎనర్జీ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌పై ఫోకస్ చేస్తుంది. రాష్ట్రంలో డేటా సెంటర్ ఆపరేటర్ల ర్యాపిడ్ ఇన్‌ఫ్లక్స్‌కు అవసరమైన థర్మల్‌డపవర్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరఫరా చేయడానికి, ఏపీలో డెడికేటెడ్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ స్థాపించండి. బ్యాటరీ ర్యాక్స్, పవర్ కండిషనింగ్ సిస్టమ్స్ , ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ ను కవర్ చేసే ఫుల్లీ ఇంటిగ్రేటెడ్, ఇన్-హౌస్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ మాన్యుఫాక్చరింగ్, అసెంబ్లీ ఫెసిలిటీ సెటప్ యూనిట్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. డెల్టా ఎలక్ట్రానిక్స్‌డథర్మల్ సంస్థ.. మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్. వారు ప్రధానంగా నాలుగు వ్యాపార విభాగాల్లో ఆపరేట్ చేస్తారు. పవర్ ఎలక్ట్రానిక్స్, మొబిలిటీ, ఆటోమేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. వారికి ప్రపంచవ్యాప్తంగా 51 ఫ్యాక్టరీలు,



73 ఆర్‌డడి సెంటర్లు, 157 సేల్స్ ఆఫీసులు ఉన్నాయి. ఏప్రిల్ 2026 నాటికి వారి మార్కెట్ క్యాపిటల్ ౮166.97 బిలియన్ గా ఉంది. డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జూన్ 20, 2008న బెంగళూరులో స్థాపించబడింది. డెల్టా ఎలక్ట్రానిక్స్‌కు రుద్రపూర్ (ఉత్తరాఖండ్), గుర్గావ్ (హర్యాన) మరియు కృష్ణగిరి (తమిళనాడు)లో



మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీలు ఉన్నాయి, గుర్గావ్, బెంగళూరులో ఆర్‌డడి సెంటర్లు ఉన్నాయి. డెల్టా ఎలక్ట్రానిక్స్ సెప్టెంబర్ 2027 నాటికి భారతదేశంలో ౮500 మిలియన్ పెట్టుబడులు పెట్టాలని చేయాలని ప్లాన్ చేస్తోంది, మాన్యుఫాక్చరింగ్ విస్తరణ, సప్లయర్ ఎకోసిస్టమ్, హౌసింగ్, సస్టైనబిలిటీ ఇనిషియేటివ్‌లపై ప్రధానంగా దృష్టి సారిస్తోంది.

# డ్రగ్స్‌కు చెక్... యువతకు ఉపాధి మార్గం - కలెక్టర్ టి.నిషాంతి



**అల్లూరి జిల్లా, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :28**

ఏఎస్ఆర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి అధికారులను ఆదేశించారు. నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటానికి అవగాహన కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన అత్యవసరమని పేర్కొన్నారు. యువతకు సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తూ, వారి సామర్థ్యాలను పెంపొందించేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించాలన్నారు. మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అన్ని శాఖలు సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు. ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి మండలంలో బ్యాంకింగ్ సేవలను విస్తరించాలని, లోన్ మేళాలు నిర్వహించి యువతకు రుణాల మంజూరు ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ బకాయిల వసూలుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని బ్యాంకు అధికారులకు ఆదేశించారు. ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి మండలంలో బ్యాంకింగ్ సేవలను విస్తరించాలని, లోన్ మేళాలు నిర్వహించి యువతకు రుణాల మంజూరు ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ బకాయిల వసూలుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని బ్యాంకు అధికారులకు ఆదేశించారు. అదే విధంగా అక్షరాస్యత పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై కూడా దృష్టి సారిస్తూ, ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నియమాల అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువతలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాల నియంత్రణతో పాటు ఉపాధి అవకాశాల విస్తరణ, అవగాహన కార్యక్రమాలు, ఆర్థిక సాధికారత కలిపి అమలు చేసినప్పుడే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని కలెక్టర్ టి.నిషాంతి స్పష్టం చేశారు.

# జీరో ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి?

పోలీసులకు మనం ఏదైనా నేరంపై ఫిర్యాదు చేస్తే, వారు దానిని నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించేందుకు ఉపయోగించే అధికారిక పత్రాన్ని ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్ ) అంటారు. సాధారణంగా, నేరం ఎక్కడ జరిగితే ఆ ప్రాంతానికి చెందిన పోలీస్ స్టేషన్‌లోనే ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. అయితే, ప్రతి సందర్భంలో ఇది సాధ్యంకాదు. ఈ సమస్యకు పరిష్కారంగా వచ్చిన వ్యవస్థే "జీరో ఎఫ్ఐఆర్". జీరో ఎఫ్ఐఆర్ అంటే నేరం ఎక్కడ జరిగిందన్నది సంబంధం లేకుండా, బాధితుడు లేదా ఫిర్యాదుదారుడు తనకు దగ్గరలో ఉన్న లేదా అందుబాటులో ఉన్న ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా ఫిర్యాదు నమోదు చేయించుకోవచ్చు. ఆ స్టేషన్ పోలీసులు ఫిర్యాదును స్వీకరించి, తరువాత అది సంబంధిత పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తారు. ఈ విధానం 2012లో దేశాన్ని కుదిపేసిన నిర్భయ కేసు తరువాత జరిగిన చట్టపరమైన మార్పుల్లో భాగంగా అమల్లోకి వచ్చింది. జస్టిస్ వర్మ కమిటీ సూచనల మేరకు 2013లో క్రిమినల్ లా సవరణ చట్టం ద్వారా జీరో ఎఫ్ఐఆర్ ప్రవేశపెట్టబడింది. ఈ మార్పు ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ న్యాయం అందేలా చేయడమే లక్ష్యంగా తీసుకొచ్చారు. సాధారణంగా ప్రతి ఎఫ్ఐఆర్ కు ప్రత్యేక నంబర్ ఉంటుంది. కానీ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసే సమయంలో ప్రారంభంలో "0" (జీరో) నంబర్‌తో నమోదు చేస్తారు. తరువాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు కేసు బదిలీ అయినప్పుడు, ఆ స్టేషన్ వారు కొత్త ఎఫ్ఐఆర్ నంబర్ కేటాయిస్తారు. అయితే, నంబర్ జీరోగా ఉన్నందుకు దాని చట్టపరమైన విలువలో ఎలాంటి తగ్గుదల ఉండదు. జీరో ఎఫ్ఐఆర్ కూడా సాధారణ ఎఫ్ఐఆర్ లాగే పూర్తిస్థాయి చట్టపరమైన ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. ఈ విధానం వల్ల ప్రజలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా, సరైన పోలీస్ స్టేషన్ ఏదో తెలియక బాధితులు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. అలాగే, పోలీసులు "ఇది మా పరిధి కాదు" అంటూ ఫిర్యాదు స్వీకరించకుండా తిరస్కరించే అవకాశం ఉండదు. కాగ్నిజబుల్ నేరాల విషయంలో పోలీసులు




ఎటువంటి ఆలస్యం లేకుండా కేసు నమోదు చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. కాగ్నిజబుల్ నేరాలు అంటే, కోర్టు అనుమతి లేకుండానే పోలీసులు నేరుగా అరెస్టు చేయగలిగే తీవ్రమైన నేరాలు. ఇటువంటి కేసుల్లో బాధితులు మాత్రమే కాకుండా, కుటుంబ సభ్యులు, సాక్షులు లేదా నేరం గురించి తెలిసిన ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు. పోలీసులు దాన్ని తప్పనిసరిగా నమోదు చేయాల్సిందే. ఉదాహరణకు, ఒక వ్యక్తి విశాఖపట్నంలో ఉన్నప్పటికీ, అతనికి తెలంగాణలో జరిగిన నేరంపై ఫిర్యాదు చేయాల్సి వస్తే, అతను విశాఖపట్నంలోని ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. ఆ తరువాత ఆ కేసును తెలంగాణలోని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తారు. మొత్తానికి, జీరో ఎఫ్ఐఆర్ అనేది ప్రజలకు తక్షణ సహాయం అందించే, న్యాయానికి చేరువ చేసే కీలకమైన చట్టపరమైన సాధనం. నేరం జరిగిన ప్రదేశం పరిమితులను దాటి, బాధితులకు ఎక్కడైనా న్యాయం పొందే అవకాశాన్ని కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం.

**జె. కనక దుర్గ లక్ష్మీ**
**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉత్తరాంధ్ర ఇంచార్జి.**


# పరారీలో ఉన్న గంజాయి నిందితుడి అరెస్ట్



**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :28**

జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో, అనకాపల్లి పట్టణ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గత కొంతకాలంగా పరారీలో ఉన్న కీలక నిందితుడిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, సబ్ డివిజన్ డీఎస్పీ ఎం. శ్రావణి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఏడాది జనవరిలో అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితుడైన నీలగిరి హరీష్, లేటు శ్రీనివాసరావు, సుబ్రమణ్య కాలనీ, అనకాపల్లి అయినా సదరు ముద్దాయి గత కొంతకాలంగా పోలీసులకు చిక్కకుండా బెంగళూరు తదితర ప్రాంతాల్లో తలదాచుకుంటూ తిరుగుతున్నాడు. ఏప్రిల్ 27 అర్ధరాత్రి సమయంలో నిందితుడు సుబ్రమణ్య కాలనీలో సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో, పట్టణ ఎస్హెచ్ఓ జి. ప్రేమ్ కుమార్, ఎస్సై డి. శ్రీనివాసరావు మరియు సిబ్బంది మెరుపు దాడి నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి ఐదు కిలోల గంజాయిని కొనుగోలు చేసి, గాజువాకకు చెందిన ఇద్దరికి అక్రమంగా సరఫరా చేసినట్లు తెలిపాడు. ఈ వ్యవహారంలో సుమారు రూ.43,000 విలువైన లావాదేవీలు జరిగినట్లు వెల్లడించాడు. పోలీసు రికార్డుల ప్రకారం నిందితుడిపై ఇప్పటికే రెండు గంజాయి కేసులు, రెండు చోరీ కేసులు నమోదై ఉన్నాయి.

# గూగుల్ డేటా సెంటర్ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి అభినందనలు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

దేశంలోనే అన్ని వనరులతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ రావడం ఆహ్వానించ దగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఒక ప్రకటనలో కూటమి ప్రభుత్వాన్ని కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ని అభినందించారు. సాధ్యమైనంత తొందరగా నిర్మాణం పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి, స్థానిక రాజకీయ నాయకుల నుండి ఎలాంటి ఆటంకాలు లేకుండ చూడాలని ముఖ్యమంత్రికి ఆమె విజ్ఞప్తి చేసారు. గతంలో అనేక ప్రారంభోత్సవాలు జరిపి కూడ ఇంత వరకు పూర్తి కాని ప్రాజెక్టలు చాలా ఉన్నాయని. గూగుల్ డేటా సెంటర్ తొందరగా ప్రారంభం అయితే అనేక ఐ టీ కంపెనీలు వచ్చే అవకాశం ఉన్నాయని, విశాఖ దక్షిణది రాష్ట్రాలలో ఐ టీ హైదరాబాద్, బెంగళూరుని మించి ఐ టీ క్యాపిటల్ గా ఎదిగే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని, పోలవరం ప్రాజెక్ట్ లాగా కాలయాపన చేయవద్దని ప్రియాంక విజ్ఞప్తి చేసారు.

# సాంకేతికతతోనే సంక్షేమం వేగవంతం

### వివోఏలకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందరావు

### పేదరిక నిర్మూలనే లక్ష్యం: ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు అందజేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

రాష్ట్రంలోని పేదరిక నిర్మూలన, అట్టడుగు వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పేదరిక నిర్మూలన సంస్థ సర్ఫ్ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘ సహాయకులకు 5 జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ మరియు వివిధ పథకాల కింద లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నియోజకవర్గంలోని మొత్తం 154 మందికి విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు (వివోఏ) పరిజ్ఞానాన్ని దగ్గర చేయడంలో భాగంగా అత్యాధునిక 5 జి మొబైల్ ఫోన్లను అందజేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ పథకాల అమలు, డేటా నమోదు ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళా సాధికారతకు పునాది వేయగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లి డ్వాక్రా వ్యవస్థను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేశారని ఆయన గుర్తుచేశారు. నాడు చంద్రబాబు గారు వేసిన ఆ పునాది వల్లే నేడు మహిళా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ట్రైకార్ ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా ఎంపికైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు స్వయం ఉపాధి నిమిత్తం మంజూరైన 47 మందికి రూపాయలు 52 లక్షల 50 వేలు పిఎం ఏజీ వై సబ్సిడీ రుణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ఆర్థిక ఎదుగుదలే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, లంకె భీమరాజు,సుధా చిన్న, మల్లుల రామకృష్ణ, మంద గెద్దయ్య ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విశాఖలో క్యారియర్ జీసీసీ ఏర్పాటు చేయండి

### క్యారియర్ ఎండీ సుందర్ నారాయణన్‌తో మంత్రి లోకేష్ భేటీ



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

క్యారియర్ ఎండీ సుందర్ నారాయణన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఐటీ, లాజిస్టిక్స్, పారిశ్రామిక రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో క్యారియర్ సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. ఏఐ-డ్రివెన్ సొల్యూషన్స్ డిమాండ్‌ను తీర్చడానికి డేటా సెంటర్ కూలింగ్, ప్రిడిక్టివ్ హవాక్ సిస్టమ్‌లకు అధునాతన మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి. స్పెసిఫికేషన్‌ల కోసం పెద్ద స్థాయి మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీతో గ్లోబల్ రిఫ్రిజరేషన్‌ డ కోల్డ్-చైన్ ఎక్స్‌పోర్ట్ హబ్ ను ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఇంటిలిజెంట్ క్లైమేట్, ఎనర్జీ సొల్యూషన్లలో గ్లోబల్ లీడర్ గా ఉంది. హవాక్ , రిఫ్రిజరేషన్, భవన ఆటోమేషన్ సిస్టమ్‌లను ప్రపంచవ్యాప్తంగా అందిస్తుంది. క్యారియర్ సంస్థ ఏప్రిల్ 2026 నాటికి వి52.92 బిలియన్ల మార్కెట్ క్యాపిటల్ కలిగి ఉంది.

## పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ ఆనందరావు





**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28**

పట్టణంలోని స్ట్రీట్ వండర్స్ పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలు పాటించాలని అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ ఆనంద్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హిమాలయ హోటల్లో స్ట్రీట్ వండర్స్ కు శిక్షణ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు మరియు నూనె తదితర వాటిలో కల్తీ జరుగుతుందని, అదేవిధంగా శుభ్రత పాటించడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించి శుభ్రతను పాటించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 100 మంది స్ట్రీటు వెండర్స్ పాల్గొనడం జరిగినది. ఇట్టి ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, నేస్లీ కంపెనీ వసీం అహ్మద్, సీనియర్ మేనేజర్, నస్వి నుండి రోషన్ కుమార్ చౌదరి, ఫుడ్ సేఫ్టీ మహబూబ్నగర్ ఆఫీసర్ శ్రీలత, స్ట్రీట్ వండర్స్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

### భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆళ్లగడ్డ మండల కమిటీ



**ఆళ్లగడ్డ, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

వేసవికాలంలో పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ పేర్కొన్నారు. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్ళనివ్వద్దు. అవసరమైతే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్ళి ఈత నేర్పించడం చెయ్యలని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కమిటీ విన్నపం మోటార్ సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. ఎక్కువ సేపు మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు వారి చేతికి ఇవ్వకూడదు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకుండా మన ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను, పద్ధతులను నేర్పించాలని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ తెలిపారు. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి వెళ్ళకుండా చూసుకోవాలి. వేసవిలో ఎండ వేడితో అనేక రకాల సమస్యలు వస్తాయి. అధిక ఎండతో పిల్లలలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంది. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం, ఆహారంపై చాలా శ్రద్ధ వహించి వేసవిలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని.

## పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలం.. ఆందోళన వద్దు - ఆర్ఎస్ఐ గౌస్ పాషా



**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28**

నాగర్‌కర్నూల్ పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ మరియు డీజిల్ కొరత ఏమీ లేదని, నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించవద్దు అని ఆయన కోరారు. కొందరు ప్రజలు భయాందోళనతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల అనవసరమైన రద్దీ ఏర్పడి కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అవాస్తవాలను నమ్మి ఆందోళన చెందవద్దని కోరారు. బాటిళ్లు, ట్యాంకుల్లో ఇంధనం సరఫరా నిలిపివేత ఉంటుందని తెలిపారు. విడిగా తెచ్చే డబ్బాలు, బాటిళ్లు లేదా పెద్ద ట్యాంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయడం ని నిషేధించబడింది అని కేవలం వాహనాలకు మాత్రమే ఇంధనం నింపబడుతుంది అని ఆయన తెలిపారు. పంపిణీ సజావుగా సాగేందుకు పట్టణ ప్రజలు పోలీసులకు, బంక్ సిబ్బందికి సహకరించాలని నాగర్‌కర్నూల్ ఆర్.ఎస్.ఐ. గౌస్ పాషా కోరారు.

## గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయం

### భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు




**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో భాగంగా ఒక సరికొత్త అధ్యాయం విశాఖలో ప్రారంభమైందని భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావు పేర్కొన్నారు.రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేలా విశాఖపట్నం మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదికైందని, గూగుల్ తన భారీ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందడుగు వేయడం గర్వకారణమని అన్నారు. ఆనందపురం మండలం తర్లువాడలో మంగళవారం జరిగినగూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో, వన్ గిగావాట్ సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటవుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో ఒకే చోట ఇంత భారీ స్థాయిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావడం ఇదే ప్రథమమని అభివర్ణించారు. ఈ కేంద్రం ఏర్పాటుతో స్థానిక యువతకు భారీగా ఐటీ మరియు సాంకేతిక రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు పేర్కొన్నారు. ?విశాఖపట్నాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఇప్పటికే ఐటీ, టూరిజం మరియు హౌసింగ్ రంగాల్లో నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ సందర్భంగా వివరించారు. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కూడా అందుబాటులోకి రానుండటంతో విశాఖ రూపురేఖలు మరింత మారనున్నట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వం, లోకేష్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దేశంలో వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు, అందులో 30 శాతం విశాఖపట్నానికి రావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

## విలేకరులపై దాడులు సమాజానికి గొడ్డలి పెట్టు




**మదనపల్లిజిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28. సిటిజన్ టైమ్స్**

ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన దుండగులను ఎన్కౌంటర్ చేయాలని మాలమహానాడు నాయకులు తుమ్మల ధరణ్ కుమార్, జెట్టి మల్లికార్జున, లు డిమాండచేశారు. ఈరోజు ఉమ్మడి చిత్తూరు జిల్లా వి. కోటలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య అమానుషం,అనాగరికం, పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడం దారుణం ఆంధ్రజ్యోతి విలేకరిని హత్య చేసిన దుండగులను ఎన్కౌంటర్ చేయాలి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయి తప్పిదాలను ఎత్తిచూపితే విలేకరులపై దాడులు, హత్యలు చేసి భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్య అని రోజురోజుకు విలేకరులపై దాడులు హత్యలు అధికమవుతున్నాయని, న్యాయస్థానాలు, ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని,సమాజంలో నాలుగవ స్తంభంమైన విలేఖరులు కుటుంబాలను సైతం త్యజించి సమాజ సేవ కోసం అహర్నిశలు పాటుపడే విలేఖరులను ఇలా నడిరోడ్డుపై విచక్షణారహితంగా చంపడం వారిపై దాడులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని,ప్రభుత్వాలు ఇకనైనా విలేఖరులకు రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందని,రౌడీషీటర్ దాడిలో అత్యంత కిరాతకంగా అసువులు బాసిన ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడి, పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా దుండగులను ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తామని తెలిపారు.

## మాజీ సీఎం కలికిరికి రాక



**కలికిరి, సిటిజన్ టైమ్స్,ఏప్రిల్ 28**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు 30-04-2026 ( గురువారము) సాయంత్రం హైదరాబాదు నుండి బయలుదేరి 7 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన కార్యకర్తలతో కలికిరి బిజెపి కార్యాలయానికి చేరుకుంటారు. 01-05-2026, శుక్రవారం కలికిరి బిజెపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులకు అందుబాటులో ఉంటారని వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప తెలియజేశారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళల కుట్టు మిషన్ శిక్షణ...





**మలికిపురం సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 28**

అంబేద్కర్ కోనసీమ జిల్లా, మల్కిపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం మోరి గ్రామంలో గాంధీ పార్క్ దగ్గర చింతా విగ్నేశ్వర రావు ఇంటి పైన గత మూడు నెలలుగా ఈ కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటు చేయటమైనది. ఆ శిక్షణను పూర్తి చేసుకుని రాత పరీక్ష నిర్వహించడం, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రానికి అధ్యక్షులు గెడ్డం ఫిలిప్ రాజు, జిల్లా రోటరీ వాటర్ అండ్ శానిటేషన్ చైర్ నల్లి శివ కుమార్ పాల్గొని శిక్షణ తీసుకున్న వారికి కొన్ని సలహాలు సందేశాలు ఇవ్వడమయినది. త్వరలో ఈ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు ఇచ్చి, వారికి అన్ని విధాల సేవలు అందిస్తున్నామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ ఒకేషనల్ చైర్ ఉగ్గున శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ అంకం సింహాద్రి, కుట్టు మిషన్ ట్రైనర్ గూడుపు మహాలక్ష్మి, సలాది సత్యనారాయణ, కొండా మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.యానాంలో వేదాంత సౌజన్యంతో కిమ్స్ హాస్పిటల్ చే

### ఉచిత మెగా మెడికల్ క్యాంపు





**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

మంగళవారం నాడు ఎస్.యానాం లో "వేదాంత" సంస్థ సౌజన్యంతో "కిమ్స్ – ఆయువు భరోసా" కార్యక్రమం లో భాగంగా కిమ్స్ హాస్పిటల్ వైద్యులు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు కిమ్స్ మార్కెటింగ్ మేనేజర్ పి.సురేష్ తెలిపారు. ఈ క్యాంపు లో జెనరల్ మెడిసిన్, స్త్రీల వ్యాధుల విభాగము, కంటి వైద్య విభాగము, విభాగముల వైద్యులు రోగులను పరీక్షించి వైద్య సలహాలు ఇచ్చారు. శస్త్ర చికిత్స అవసరమైన రోగులను కిమ్స్ హాస్పిటల్ కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక శాసన సభ సభ్యులు అయితా బత్తుల ఆనందరావు , వేదాంత సంస్థ సి.ఎస్.ఆర్. హెడ్ సోమన్ దేవ్ , అయితాబత్తుల రాజ శేఖర్ , గ్రామ పెద్దలు లంకె భీమ రాజు, చిలుకూరి రాంబాబు,పలుచోల బుజ్జి, దంగేటి చిట్టి బాబు, పినిశెట్టి నరసింహా రావు, జోగే రాజారామ్, రాజేశ్వరి దేవి, ఇతర గ్రామ పెద్దల ఆధ్వర్యం లో జరిగినట్లు సురేష్ తెలిపారు. ఈ మెగా క్యాంపు ద్వారా సుమారు 100 మందికి పైగా స్థానిక ఎస్.యానాం ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు.ఇటువంటి సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న వేదాంత సంస్థ సి.ఎస్.ఆర్. హెడ్ సోమన్ దేవ్ ని, క్యాంపు నిర్వాహకులను, సేవలు అందించిన వైద్యులు, వైద్య బృందాన్ని కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు గారు మరియు ఎం.డి, రవి కిరణ్ వర్మ అభినందించారు.

## గూగుల్ డేటా సెంటర్ ఆంధ్రాకు తలమానికం...

### *ప్రపంచ దేశాల చూపు ఆంధ్రా వైపు...*

### *వైజాగ్ లో డేటా సెంటర్ భూమి పూజతో నవశకానికి నాంది*

### *అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి*





**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**


గూగుల్ డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్ కు తలమానికంగా నిలుస్తుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అన్నారు. లక్షా ముప్పై అయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడితో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు నేడు భూమి పూజ చేయడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలకంగా మారుతుందని ఈ భూమి పూజా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ హరీష్ బాలయోగి స్పందించారు. ముందుగా ఈ భూమి పూజకు విచ్చేసిన కేంద్ర రైల్వే మరియు ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ , సహచర ఎంపీ లతో ఎంపీ హరీష్ విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాలకు అవకాశం ఉంటుందని దీంతో నిరుద్యోగులకు పెద్ద శుభవార్త అని అన్నారు. భాతరదేశ ఆర్థిక, సాంకేతిక శక్తికి కీలకంగా మారుతుందన్నారు. ప్రపంచ దేశాలు ఆంధ్రా వైపు చూస్తాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనా సామర్థ్యం తెలిసే కీలక పెట్టుబడులు మన రాష్ట్రం చూస్తున్నాయన్నారు. ఈ డేటా సెంటర్ ను ఆంధ్రాకు తీసుకురావడానికి మంత్రి నారా లోకేష్ చాలా చొరవ తీసుకున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో నూతన శకం ప్రారంభమైందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# అత్యంత వైభవంగా కొండుకుదురు శ్రీ ఆర్ల ఆక్కమ్మ తల్లి జాతర మహోత్సవాలు









**అయినవిల్లి సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆర్ల అక్కమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. కొండుకుదురు గ్రామ దేవత శ్రీ ఆక్కమ్మ తల్లి ని వేలాది మంది భక్తులు దర్శించుకుని, నైవేద్యాలు సమర్పించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ఉన్న ర్యాలీ ఇంటి పేరు గల వారిని పుట్టింటి గల వారిగాను,మేడిది ఇంటి పేరు గల వారిని అత్తింటి వారి గాను, పెంట ఇంటి పేరు గల వారిని తాత ఇంటివారిగాను పూర్వికులు నిర్ణయం మేరకు వరుసల వారి విధానంలో శ్రీ ఆర్లక్కమ్మ తల్లి వంశీకులుగా ఆచారాలు కొనసాగిస్తున్నారు. కుల, మత, వర్గ ,విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా సమన్వయంతో ప్రశాంతంగా జాతర మహోత్సవం నిర్వహించారు, కొండుకుదురు గ్రామ దేవత శ్రీ ఆర్ల అక్కమ్మ తల్లి అమ్మవారిని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ , నాయకులు దర్శించుకున్నారు. ఏప్రిల్ 27న సోమవారం రోజు శ్రీ ఆర్ల అక్కమ్మ తల్లి కి చలువ కావెళ్లతో ఊరు పొలిమేర వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి చెట్టు వద్ద నైవేద్యాలు సమర్పించి జాతర మహోత్సవం ప్రారంభించారు. అనంతరం భారీ బాణాసంచా కాల్పులతో, మేళ తాళాలతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, శ్రీ ఆర్ల కమ్మ తల్లి అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం తీర్థ మహోత్సవం భారీ ఎత్తున నిర్వహించి, పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు, దేశ విదేశాల నుండి వచ్చిన ఆడపడుచులతో తలపై గండ్ర దీపాలు ధరించి, భక్తి పారవశ్యంతో కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, కొండుకుదురు గ్రామ దేవత శ్రీ ఆర్లక్కమ్మ తల్లి అమ్మవారి కి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర తీర్థ మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులందరూ కలిసిమెలిసి పనిచేయగా, పి.గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్రరాజు భీమరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అంబేద్కర్ అందరివాడు జాతీయ సభ

**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఏప్రిల్ 28 సిటిజన్ టైమ్స్**



కాకినాడ జిల్లా తిమ్మాపురం వై జంక్షన్ దగ్గర భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ అందరివాడు అనే సమస్తకు అధ్యక్షుడు బుర్ర విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా ఈ జాతీయ సభను నిర్వహించడం జరిగింది.ఈ సభను మొట్టమొదటిగా ఉమ్మడి రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నిర్వహించారని, అప్పటి నుండి ఇప్పటి వరకూ సుమారు 25 సార్లు ఈసాధన నిర్వహించారని అన్నారు.ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అనాది కాలం నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి, గణతంత్ర దేశంగా ఏర్పడేవరకు, దేశంలోని భౌగోళిక, సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక పరిస్థితుల స్థితి, గతులపై లోతైన అధ్యయనం చేసి, సమాజంలో ఉన్న అసమాన తలను క్షుణ్ణంగా పరిశీలించిన సామాజిక శాస్త్రవేత్త డా బి.ఆర్. అంబేద్కర్.ఈ దేశంలో నివశించే వేలాది కులాలకు, మతాలకు చెందిన కోటానుకోట్ల ప్రజల యొక్క మనోభావాలు దెబ్బతినకుండా, వారి సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ, లింగ వయోభేదాలకు తావు లేకుండా పంచభూతాల సాక్షిగా ప్రకృతి ప్రసాదించే సహజ మానవ హక్కులు ఈ దేశంలోని ప్రజలందరికి సమానంగా లభించాలని ఆకాంక్షించిన మానవ హక్కుల పరిరక్షకుడు మరియు గొప్ప మానవతావాది డాబి. ఆర్. అంబేద్కర్.అంబేద్కర్ పేరు వినగానే అందరికి గుర్తు వచ్చేది భారత రాజ్యాంగం.ఇందులో ప్రభుత్వ నిర్మాణం, అధికారాలు, ప్రజల హక్కులు వాటి మధ్యగల సంబంధాలు గురించి ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పడిన మన గణతంత్ర దేశంలో 18 సంలు నిండిన వారందరికి సార్వజనీన ఓటు హక్కు కల్పించి, పరిపాలన విధానం ప్రజల చేతికి అప్పగించి, రాజకీయ న్యాయాన్ని, అన్నిరకాల సామాజిక వివక్షలను రద్దుచేసి సామాజిక న్యాయాన్ని మరియు ఆర్థిక అంతరాలు తగ్గించడం కోసం ఆర్థిక న్యాయాన్ని భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికి ప్రసాదించిన నవభారత నిర్మాత, అభ్యుదయవాది డా బి.ఆర్.అంబేద్కర్, మనిషి పతనానికి సామాజిక, రాజకీయ మరియు మత పరిస్థితులే కారణమని స్వేచ్ఛ అందరికి ప్రసాదించి, అణచివేతను పూర్తిగా నిషేదించారు.బాల బాలికల వికాశానికి, మహిళలకు మరియు కార్మిక కర్షక ప్రజానీకానికి ప్రత్యేక హక్కులు కల్పించారు డా బి.ఆర్. అంబేద్కర్.వంద యేళ్ళ భవిష్యత్తును ముందుగా పసిగట్టి జనాభా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ బీసీ, క్రిస్టియన్, ముస్లిం, మైనారిటీల కోసం మరియు ఆర్థికంగా వెనుకబడిన ఇతరులు ఓసి కోసం రిజర్వేషన్లు కల్పించి సర్వేజనా సుఖినోభవంతు అన్న సూక్తికి రాజ్యాంగం ద్వారా సరైన నిర్వచనం కల్పించి రుజువు చేసారు.అలాంటి ప్రపంచమే గర్వించదగిన వ్యక్తి, జ్ఞానజ్యోతి, ఈ దేశప్రజల జీవితాలకు వెలుగు ప్రసాదించిన అజ్ఞాత సూర్యుడు. ఈ దేశ భవిష్యత్ యొక్క దిశా-దశా నిర్దేశించిన నాయకుడు కొందిరివాడా? అందరివాడా? భరత భూమి గర్వించే భారతదేశ ముద్దు బిడ్డ, అందరికి ఆదర్శవంతుడు, మార్గదర్శకుడు, దార్శనికుడు అయిన డా బి.ఆర్. అంబేద్కర్ కొందరివాడు కాదు,అందరివాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు పంపించే తల్లిదండ్రులకు హెచ్చరిక- నాగర్ కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్

**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28**




ప్రస్తుత వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఈత కోసం చెరువులు, కుంటలు మరియు బావుల వద్దకు వెళ్లే ప్రమాదం ఉందని, ఈ విషయంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నాగర్‌కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వేసవి తాపం నుండి ఉపశమనం కోసం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువకులు ఈత నేర్చుకోవాలనే ఉత్సాహంతో నీటి వనరుల వద్దకు వెళ్తుంటారని, అయితే నీటి లోతు తెలియక పోవడం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు అనే విషయంపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలి. చిన్న పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు, ప్రాజెక్టుల వద్దకు ఒంటరిగా పంపకూడదు. ఈత రాని వారు, లోతైన నీటిలోకి వెళ్లకుండా కట్టడి చేయాలి నీటిలో ఉండే ప్రమాదాల గురించి పిల్లలకు ముందే వివరించి చెప్పాలి. పిల్లల ప్రాణాలు ఎంతో విలువైనవి. సెలవుల్లో సరదా కోసం వెళ్ళే ఈత, విషాదంగా మారకుండా ఉండాలంటే తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉంది. నిబంధనలు అతిక్రమించి ప్రమాదకరమైన నీటి వనరుల వద్దకు వెళ్లే వారిపై కూడా దృష్టి సారిస్తున్నాం అని ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## తాళ్ళరేవు హెచ్పీసీఎల్ బంకును తనిఖీ చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్..

**తాళ్ళరేవు సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

తాళ్ళరేవులోని హెచ్పీసీల్ ఆయిల్ బ్యాంకును మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. రెవిన్యూ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. బంకు యజమానులతో మాట్లాడి ఇంధనం అయిపోవడానికి గల కారణాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డీజిల్ సరఫరాకు సంబంధించి వరికోత మిషన్ల వినియోగానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాన్నారు. ఇందుకు తహసీల్దార్, వ్యవసాయ అధికారులు నిర్ధారించిన వారికి రోజుకు 70 కిలో లీటర్ల డీజిల్ సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఎవ్వరికి టిన్నులు, బాటిల్స్ లలో డీజిల్ సరఫరా చేయవద్దని బంకు యాజమానులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఈ బంకులో స్టాక్ లేదని, మధ్యాహ్నం నాటికి 15 కిలో లీటర్ల డీజిల్, 5కిలో లీటర్ల పెట్రోల్ లోడ్ పంపించడం జరుగుతుందని ఈ ఇంధనాన్ని సజావుగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట తాళ్ళరేవు మండలం తహసీల్దార్ పి.త్రినాథరావు, డీటీ ఎం.సూరిబాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురం శాఖా గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం






**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 28 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం శాఖా గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన తరగతులు ప్రముఖ రిటైర్డ్ ఉపాధ్యాయులు పైండా శ్రీనివాసరావు ప్రారంభించారు.ముందుగా విద్యార్థులతో ర్యాలీని నిర్వహించి,అనంతరం శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సెల్ ఫోన్లు విడనాడి పుస్తకం చదవడం నేర్చుకోవాలని,ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నీతి కథలు చెప్పడం,కథలుచెప్పడం, చదవడం, డ్రాయింగ్ స్పోకెన్ ఇంగ్లీష్, కాలిగ్రాఫ్, ఆర్ట్, కంప్యూటర్స్,మరియు పెయింటింగ్ మొదలైన అంశాలలో నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇస్తున్నామని కావున విద్యార్థులందరూ విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా పెంపొందించుకోవాలని కోరారు.తదుపరి ప్రముఖ డ్రాయింగ్ మరియు చేతి వ్రాత నిపుణులు బొండా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ వేసవి శిక్షణ శిబిరాలు ద్వారా గ్రంథాలయంలో విద్యార్థులు చక్కటి క్రమ శిక్షణతో పాటుగా వివిధ రకాలైన పుస్తకాలను చదవడం. చేతివ్రాతను మెరుగుపరచుకోవడంతో బాటుగా వివిధ అంశాలలో శిక్షణ తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలనితెలిపారు.అనంతరం గ్రంథాలయాధికారి ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణా తరగతులు జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, కావునవిద్యార్థులందరూ శిక్షణ శిబిరాలకు హాజరయి విద్యా ప్రమాణాలు మెరుగుపరుచు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు,రిసోర్స్ పర్సన్స్, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ వెనుక కార్ ఢీ - నాలుగు ప్రాణాలు బలి





**విజయనగరం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :28**

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం పేరాపురం జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై ఏప్రిల్ 27 అర్ధరాత్రి ఘోర రహదారి ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అర్ధరాత్రి సమయంలో ఒక లారీ డ్రైవర్ టీ తాగేందుకు వాహనాన్ని రహదారి పక్కన నిలిపివేశాడు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ముందుగా రహదారిపై నిలుచున్న ఇద్దరిని ఢీకొట్టి, అనంతరం లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను చికిత్స కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఈ ఘటనలో మొత్తం నలుగురు మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను చికిత్స కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఈ ఘటనలో మొత్తం నలుగురు మృతి చెందారు. ప్రమాదం అనంతరం జాతీయ రహదారిపై వాహనాల రాక పోకలకు అంతరాయం కలగకుండా, ప్రమాదానికి గురైన వాహనాలను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. ప్రమాదం జరిగిన తీరుపై అధికారులతో ఎస్పీ వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనపై పూసపాటిరేగ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సహాయక చర్యల్లో భోగాపురం రూరల్ సిఐ జీ. రామకృష్ణ, పూసపాటిరేగ ఎస్సై ఐ. దుర్గాప్రసాద్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిబంధనలకు తిలోదకాలు

### రోడ్డును ఆక్రమించిన అపోలో ఫార్మసీ!







**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28**

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలు, మున్సిపల్ చట్టాలు తుంగలో తొక్కుతున్నారు. ప్రధాన రహదారిపై పాదచారులు నడవడానికి వీలు లేకుండా వ్యాపార సంస్థలు రోడ్లను ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజా సంఘటనలో, పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న అపోలో ఫార్మసీ యాజమాన్యం తమ దుకాణం ముందు ఏకంగా రోడ్డును ఆక్రమించి ఏసీ అవుట్‌డోర్ యూనిట్లను ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఏసీ మెషిన్లను భవనం పైభాగంలో లేదా ఇతరులకు ఇబ్బంది కలగని చోట ఏర్పాటు చేయాలి. కానీ, సదరు ఫార్మసీ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా మెయిన్ రోడ్డుపైనే ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి మూడు భారీ ఏసీ కంప్రెసర్లను బిగించింది. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న వేళ, ఈ ఏసీల నుంచి వెలువడే అత్యంత వేడి గాలి రోడ్డుపై వెళ్లే వాహనదారులకు, పాదచారులకు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సామాన్యులు చిన్న ఇల్లు కట్టుకుంటే నిబంధనల పేరుతో నోటీసులు ఇచ్చే అధికారులు, ఇలాంటి కార్పొరేట్ సంస్థల అక్రమాలను ఎందుకు ఉపేక్షిస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే రోడ్డుపై ఉన్న ఏసీ మెషిన్లను తొలగించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి...

*రూ 60 లక్షల నిధులతో కొత్తపేట, రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు*



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి, ఉన్నత విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి రాష్ట్ర భవిష్యత్తు అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ భావిస్తున్నారని, అందుకు తగినట్లుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారన్నారు. యువతకు ఉన్నత విద్య పూర్తికాగానే ఉపాధి అవకాశాలు లభించేలా రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకు వస్తున్నారన్నారు. మంగళవారం ఆయన కొత్తపేట విశ్వ కవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూసా1.0 నిధులు రూ. 14.44 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలు తెలుసుకున్నారు. వారు కంప్యూటర్లు కావాలని కోరగా కళాశాల అభివృద్ధి కమిటీతో ఎమ్మెల్యే మాట్లాడారు. రూ. 2లక్షలతో కంప్యూటర్లు కొనుగోలు చేస్తామని అభివృద్ధి కమిటీవారు ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 45.52 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి ఇంకా ఏయే సదుపాయాలు కావాలో వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కళాశాలలో అంతర్గత సీసీ రహదారులు నిర్మించాలని, డిజిటల్ క్లాస్ రూము కోసం ప్రొజెక్టర్ కావాలని ఎమ్మెల్యేను కోరారు. కళాశాల అభివృద్ధి కమిటీతో మాట్లాడి ఆయా పనులను త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. దీనితో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన జిమ్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో ఉన్న మెరుగైన ఫ్యాకల్టీని, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## వినియోగదారుల సంక్షేమ సంఘం సమావేశం...

**మలికిపురం సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 28**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల వినియోగదారుల సంక్షేమ సంఘం వ్యాపారస్తులతో సమావేశం ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించినారు. సంఘ అధ్యక్షులు మాలే శ్రీనివాస నగేష్ అధ్యక్షతన జిల్లా కోకోపెడ్ అధ్యక్షులు అరిగిన బలరామమూర్తి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు పరిరక్షణ, ప్రయోజనాల కోసమే వినియోగదారుల సంఘాలు పనిచేస్తున్నాయని, వ్యాపారస్తులు నిబంధనలు మేరకు చట్టబద్ధంగా అన్ని లైసెన్స్ లు పొంది వినియోగదారులకు వస్తువులు, సరుకులు విక్రయించాలని, కొంతమంది వ్యాపారస్తులు ఆహార కల్తీ, తూకాలలో మోసాలకు గురిచేస్తున్నారని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి వై రామయ్య, తూనికలు కొలతలు అసిస్టెంట్ కమిషనర్ విశ్వేశ్వరరావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు వ్యాపారస్తులకు నిబంధనల ప్రకారం వ్యాపారాలు నిర్వహించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎంపీడీవో మిల్టన్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యదర్శులు మిరియాల హనుమంతరావు, గుబ్బల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కోళ్ల వేణు ప్రసాద్, లీగల్ అడ్వైజర్ ఏలూరి లక్ష్మీ సుధ, ఇందుకూరి అచ్యుతరామరాజు, గడ్డం తులసి భాస్కర్, శర్మ, అమరేశ్వర రావు, బి ఎస్ మూర్తి, అధిక సంఖ్యలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.




# డీజిల్ కొరత సాధారణ స్థితికి తీసుకొస్తాం

## జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ కంపె నీలతో సంప్రదిస్తూ ఇటు అధికారులతో నిరంతరాయంగా మానిటరింగ్ చేస్తూ ఆయిల్ విక్రయాలు సాధారణ స్థితికి తీసుకురావడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయ సమావేశం నిర్వహించి డీజిల్ కొరత సాధారణ పరిస్థితులు నెలకొల్పే అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 110 బంకులకు గాను పది బంకులు వివిధ కారణాల మూలంగా మూతపడ్డాయని ఈనెల 29 నాటికి వాటిని పున ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 100 బంకులలో 734 కిలో లీటర్ల పెట్రోలు, 617 కిలో లీటర్ల డీజిల్ నిల్వలు ఉన్న ట్లు తెలిపారు ప్రస్తుతం వస్తున్న సప్లై పెట్రోలు 485. కిలోలీటర్లు, 784 కిలో లీటర్ల డీజిల్ జిల్లాకు చేరుతుందన్నారు. నేడు జిల్లాకు చేరుకున్న ఆయిల్ నిల్వలు పెట్రోలు 260 కిలోలీటర్లు, 365 కిలో లీటర్లు డీజిల్ ఉందన్నారు. రానున్న వారానికి గాను 1260 కిలో లీటర్ల పెట్రోలు 1980 కిలో లీటర్ల డీజిల్ అవసరం అవుతుందన్నారు. ప్రతి పెట్రోల్ బంకుపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పా టు చేసి, సరఫరా మరియు అమ్మకాలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అంబులె న్సులు, ప్రజా రవాణా వాహనాలు, నీరు, పాలు ట్యాంకర్లు, గ్యాస్ సిలిండర్ సరఫరా వాహనాలకు నిరంతర ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ వరి కోతలు ఆక్వా రేడియేటర్లకు అవసరాల కోసం డీజిల్ సరఫరా తహసీల్దార్ల సిఫార్సు మేరకు వ్యవసాయ సహాయ కులు మత్స్య



సహాయకులు ద్వారా కూపన్లు అందించడం జరుగుతుందన్నారు. ఇకపై పెట్రోల్ బంకుల వద్ద బాటిల్స్, క్యాన్లు, డ్రమ్ములలో ఇంధనం నింపడం పూర్తిగా నిషేధించబడిందన్నారు. ఆక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేయకుండా ప్రభుత్వ చర్యలకు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసిందన్నారు. జిల్లాలో ఇంధన కృత్రిమ కొరత అనేది తాత్కాలిక సమస్య మాత్రమన న్నారు. జిల్లాలో ఎక్కడ కూడా సమస్యాత్మకంగా ఇంధన సరఫరా జరగబోదని అందుకు తగిన అన్ని రకాల భద్రతా చర్య లను పోలీసు యంత్రాంగం చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వదంతులు ఉంటే వెంటనే జిల్లా కలెక్టరే ట్ కంట్రోల్ రూమ్కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రజలను అనవసరంగా భయాందోళనకు గురిచేస్తే చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. రైతులు వాహనదారులు వినియో గదారులు సంయమనం పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ఏ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమమే ధ్యేయం

## *అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు*

### *ఈదరపల్లిలో సహాయక ఉపకరణాల పంపిణీ*

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**

వికలాంగుల జీవన ప్రమాణాలు పెంచి, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు స్పష్టం చేశారు. మంగళవారం అమలాపురం రూరల్ మండలం, ఈదరపల్లిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద వికలాంగులకు ప్రభుత్వం తరపున సహాయక ఉపకరణాలను ఆయన పంపిణీ చేశారు.

**ఉపకరణాల పంపిణీ:** లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, హియరింగ్ మిషన్లు (శ్రవణ యంత్రాలు), సైకిళ్లను అందజేశారు.

**దేశంలోనే అత్యున్నత పింఛన్:** ఏ రాష్ట్రంలో లేని విధంగా వికలాంగులకు భారీగా పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**ఆరు నెలల గడువు:** నియోజకవర్గ పరిధిలోని ప్రతి వికలాంగుడిని గుర్తించి, రాబోయే ఆరు నెలల్లో అందరికీ అవసరమైన ఉపకరణాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

**ఆత్మగౌరవంతో జీవనం:** వికలాంగులు ఎవరిపై ఆధారపడకుండా బతికేలా చేసేందుకు ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం మరిన్ని పథకాలు అమలు చేస్తుందని భరోసా ఇచ్చారు.

"ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ప్రభుత్వం బడుగు,



బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆనందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెటి చంద్రమౌళి, కడలి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, పొలమూరి ధర్మపాల్ పాల్గొన్నారు. జనసేన నాయకులు ఏడిద శ్రీను, టిడిపి పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, చొల్లంగి సాయిబాబు, అరిగేలా నానాజీ, గోసంగి ఆనందరావు, కడిమి అర్జున్, బిజెపి నాయకులు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం




**మదనపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 సిటిజన్ టైమ్స్**

పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం రైతు సేవా కేంద్రం కార్యాలయం లో వ్యవసాయ శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్లో రసాయన రహిత వ్యసాయ పంటల విస్తీర్ణం పెరిగేలా తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఈ దఫా ఎల్నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం, ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా నేలలో తేమ శాతం కాపాడుకొనే విధానాలలో పంటలు సాగు ఉండాలన్నారు. వర్షపు నీటి సంరక్షణ విధానాల ద్వారా భూగర్భ జలాలు సమృద్ధిగా పంటల కు వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మిశ్రమ పంటల సాగు పెరగాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో వాల్మీకిపురం వ్యవసాయ శాఖ ఏడిఏ జి. నాగప్రసాద్, మండల వ్యవసాయ అధికారి యు. మురళీమోహన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వాతి, హరినాధ రెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## డీజీల్ కొరతతో అన్నదాత ఇక్కట్లు





**కాకినాడ జిల్లా రూరల్, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 28**

ప్రజలు అపోహలను నమ్మడం మానాలని, రెవెన్యూ అధికారుల సూచన కాజులూరు మండలంలో గత వారం రోజులుగా డీజిల్ కష్టాలు రైతుల పాలిట శాపంగా మారాయి వరి పంటలు కోతకు వచ్చి ఉండగా వాటిని కోయించేందుకు సరిపడా వరి కోత యంత్రాలు ఉన్న ప్రస్తుతం నడుస్తున్న డీజిల్ కొరతతో అవి నిరుపయోగంగా మారాయని చెప్పొచ్చు. ఒకపక్క పంట కునిగి పోతుండగా రైతన్నలు వారిని ఎంత బతిమాలిన డీజిల్ మీరు తెచ్చుకుంటే మేము చేస్తాం అన్న పద్ధతిలో సాగుతున్న ఈ పరిణామాలు రైతన్నల పాలిట శాపంగా మారి రైతన్న ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వబ్బిడి చేసుకునేందుకు రైతులు పడుతున్న కష్టం వర్ణనాతీతం ప్రభుత్వం వారు ఎన్ని చర్యలు తీసుకున్న డీజిల్ సరఫరా విషయంలో సమస్యను పరిష్కారం చేయలేక పోతున్నారు దీనికి ప్రధాన కారణం భవిష్యత్తులో డీజిల్ కొరత ఏర్పడుతుందని కొంతమంది బడాబాబులు అధిక నిల్వలు చేసుకుంటూ ప్రస్తుత రైతన్నకు ఈ పరిస్థితి తీసుకొచ్చారని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రజలు మారి భవిష్యత్తులో డీజిల్ కొరత ఉండదని ప్రజలు భావిస్తే తప్ప ఈ పరిస్థితి మారదని పోలీస్, మండల రెవిన్యూ అధికారులు వాపోతున్నారు ప్రజలు అపోహలు నమ్మొద్దని రైతులకు సరిపడా డీజిల్ నిల్వలు మన ప్రభుత్వం దగ్గర ఉన్నాయని గతంతో పోలిస్తే ఇప్పుడు ఇంకా ఎక్కువగానే సరఫరా జరుగుతోందని అనధికార అధిక నిల్వలు ఆపుకుంటే మనం డీజిల్ కష్టాల నుంచి గట్టెక్కచ్చు ని అధికారులు సూచిస్తున్నారు.

# పెట్రోల్, డీజిల్ను దారి మళ్లించే బంకులపై కఠిన చర్యలు

### ఏపీలో 3 పెట్రోల్ బంక్లు సీజ్



**అమరావతి: ( సిటిజన్ టైమ్స్): ఏప్రియల్ :28:**
బంకుల్లో ఇంధన కొరతపై మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష చేపట్టారు. పెట్రోల్, డీజిల్ను దారి మళ్లించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంకుల్లో స్టాక్ ఉన్నా.. లేదని చెప్పే బంకులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బంకుల్లో రేషన్ పద్ధతిని కొనసాగించాలని ఆదేశించారు. బంకుల మూసివేత తగ్గిందని.. కంపెనీల నుంచి సరఫరా పెరిగిందని మంత్రి తెలిపారు. ఆక్వా, వరి రైతులకు ఇంధన కొరత రాకుండా చూడాలని కోరారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పెట్రోల్ బంకులు ఉద్దేశపూర్వకంగా ఇంధనం ఇవ్వడం లేదని టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని.. వాటిపై తక్షణం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సూచించారు. **రొంపిచర్ల:** ఏపీలోని పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత కొనసాగుతోంది. దీంతో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు.. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలో నిబంధనలు పాటించని మూడు పెట్రోల్ బంకుల్ని కలెక్టర్ కృతికా శుక్లా సీజ్ చేశారు. నరసరావుపేట శ్రీనిధి ఫిల్లింగ్ స్టేషన్, పిడుగురాళ్లలోని తిరుమల ఫిల్లింగ్ స్టేషన్, చిలకలూరిపేటలోని జనతా ఫిల్లింగ్ స్టేషన్పై చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంధన అమ్మకాలు చేపట్టడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వి.కోటలో విలేకరి దారుణ హత్య

### *సంతాపం తెలిపిన ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి*

### *రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రతపై ఆందోళన..*



**పోలవరం (సిటిజన్ టైమ్స్) ఏప్రియల్ 28**
చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి (ఎ బి ఎన్) విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణంగా హత్యకు గురయ్యారు. ఉదయం వాకింగ్కు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని దుండగులు మాటు వేసి దాడి చేశారు. కత్తులతో విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.విలేకరి హత్యపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. సభ్య సమాజాన్ని కలవరపరిచే ఈ ఘటనపై ఎన్‌కౌంటర్ చేయాలని కొందరు కోరుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తూ పలు కోణాల్లో విచారణ చేపడుతోంది. పాత కక్షలా లేక వృత్తిపరమైన కారణాలా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. మృతుడి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ నిందితులను పట్టుకోవాలని ఆమె కోరారు.

# మండల పరిషత్‌లో జనగణన తరగతులు..

**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 28**
జనగణన తరగతులను సఖినేటిపల్లి మండల పరిషత్ కార్యాలయం లో జనగణన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సందేహాలు పై మంగళవారం ప్రత్యేక తరగతులను జరిపారు. ముఖ్య అతిథిగా తహసీల్దార్ వెంకటేశ్వరరావు హాజరైనారు. ఆయన మాట్లాడుతూ మే 1 తేదీ నుండి జనగణన కార్యక్రమం జరగనుందని, ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గణకులు ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించి, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు ఆధారమని, అందులో ప్రతి సమాచారం నిజనిర్ధారణతో నమోదు కావాలని, శిక్షణలో



నేర్చుకున్న విధానాలను కచ్చితంగా అమలు చేయాలని గణకులకు సూచించారు. మూడు విడతలుగా ఇచ్చిన శిక్షణ సందేహాలను నివృత్తి చేశారు. గణకులు, సూపర్వైజర్లు పాల్గొని జనగణన విధానాలపై



అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజ్ కుమార్, డిప్యూటీ ఎంపిడివో సూర్యనారాయణ, ఆర్ ఐ వి రామారాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వాకల్చర్‌కు అండగా కూటమి ప్రభుత్వం

### - డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదు
### - జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ
### - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, :( సిటిజన్ టైమ్స్ ):ఏప్రిల్ 28:**
ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,34,617 హెక్టార్లలో ఆక్వాకల్చర్ సాగు జరుగుతోందని, అందులో 1,21,829 హెక్టార్లలో చేపల పెంపకం, 1,12,788 హెక్టార్లలో ఉప్పునీటి సాగు జరుగుతోందని పేర్కొన్నారు. శ్రింప్, సీ బాస్ వంటి వాణిజ్య పంటలు సాగు చేస్తున్న సుమారు 1.2 లక్షల హెక్టార్లకు 24 గంటల నిరంతర విద్యుత్ అవసరం ఉందని మంత్రి తెలిపారు. విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 2 గంటల విద్యుత్ కోత ఉన్నట్లు అంచనా వేస్తూ, ఒక హెక్టారుకు రోజుకు సుమారు 5 లీటర్ల డీజిల్ అవసరం అవుతోందని వివరించారు. వారానికి ఒక హెక్టారుకు 40 లీటర్ల డీజిల్ అవసరం కాగా, మొత్తం 1.2 లక్షల హెక్టార్లకు వారానికి సుమారు 5000 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉంటుందని తెలిపారు.

**డీజిల్ సరఫరా పర్యవేక్షణలో కట్టుదిట్టమైన చర్యలు**

ఆక్వాకల్చర్ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాల వారీగా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రత్యేకంగా పరిస్థితిని సమీక్షిస్తూ, డీజిల్ అందుబాటును పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారంతో ప్రతి ప్రాంతంలో సమన్వయం కొనసాగుతోందని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి, అవసరమైన మద్దతు అందిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# కోనసీమ మైగ్రేషన్ సెంటర్ కి ప్రశంసల జల్లు

**అమలాపురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 28**
సౌదీ అరేబియాలో గుండెపోటుతో మరణించిన రాజానగరం మండలం కొత్త తుంగపాడు గ్రామానికి చెందిన తోరాటి సత్యనారాయణ (సుమారు 40 సంవత్సరాలు) మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు విజయవంతంగా అప్పగించినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు తెలిపారు. తోరాటి సత్యనారాయణ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లి డ్రైవర్‌గా పనిచేస్తుండగా, 2026 ఏప్రిల్ 11న దురదృష్టవశాత్తు గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఆవేదనకు లోనై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ను సంప్రదించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబాన్ని వెంటనే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పంపించగా, రాజమండ్రి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పందించి కేసును వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావుకు అప్పగించారు. అనంతరం కే సి ఎం బృందం బాధిత కుటుంబాన్ని కలసి అవసరమైన వివరాలు సేకరించి, భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ అవసరమైన అన్ని పత్రాలను సమకూర్చి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసింది. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్స్ తెలుగు సొసైటీ, ఎంబసీ ఆఫ్ ఇండియా రియాద్ సమన్వయంతో పనిచేశాయి. భారత రాయబార కార్యాలయం అందించిన పత్రాలను పరిశీలించిన సౌదీ అరేబియా ప్రభుత్వం మృతదేహాన్ని రియాద్‌లోని భారత రాయబార కార్యాలయానికి అప్పగించగా, అనంతరం కార్గో విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడి నుండి ఏపీ ఎన్ఆర్టీ ఏర్పాటు చేసిన అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు కొత్త తుంగపాడు గ్రామంలో అప్పగించారు. ఈ సహాయ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావు,కె సి ఎం సమన్వయ అధికారి గోళ్ళ రమేష్, సిబ్బంది కడియాల సత్తిబాబు, ఎస్.ఎం. సఫియా శ్రీకాంత్ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ వలస



కార్మికులకు ఎంతో మేలు చేస్తోంది. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస కార్మికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సమస్యల మూలాలను గుర్తించి పరిష్కరించడం వంటి కార్యక్రమాల ద్వారా ఖజవీ అనేక కుటుంబాలకు ఆదరణగా నిలుస్తోంది. క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ తీసుకున్న ఈ ముందుచూపు నిర్ణయం ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.

# పటిష్ట పోలీసు బందోబస్తుతో ప్రశాంతంగా సాగిన సిరిమానోత్సవం





**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్,ఏప్రిల్ 28**
పటిష్టమైన పోలీసు బందోబస్తుతో అరసవిల్లి అసిరితల్లి సిరిమానోత్సవం ప్రశాంతంగా నిర్వహించబడింది. మంగళవారం అరసవల్లి మాడవీధిలోని దుర్గమ్మ గుడి వద్ద ప్రారంభమైన ఈ ఉత్సవం, వెలమ వీధి, నక్కవీధి, నీలం గుడి, రామ మందిరం, కాపు వీధి, బ్రాహ్మణ బొంపాడ, ఆదిత్యాలయం ప్రధాన మార్గం మీదుగా కొనసాగి, అనంతరం శ్రీ శయన వీధి, పెద్ద తోట, అరసవిల్లి ప్రధానదారి గుండా అసిరితల్లి గుడివరకు ప్రశాంతంగా ఉత్సవం సాగింది.శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సిహెచ్. వివేకానంద పర్యవేక్షణలో భారీ స్థాయిలో భక్త జనసందోహం ఉన్నప్పటికీ, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాల పార్కింగ్‌ను సక్రమంగా నిర్వహించారు. డ్రోన్ కెమెరాలు మరియు సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా చర్యలు చేపట్టింది. శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ఉత్సవం సజావుగా, ప్రశాంతంగా కొనసాగింది. విధి నిర్వహణలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కేటాయించిన ప్రదేశాల్లో పకడ్బందీగా విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

### నూతన సిఐ అల్తాఫ్ హుస్సేన్‌ను కోరిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్

**మార్కాపురం, సిటిజన్ టైమ్స్,ఏప్రిల్ 28**
జిల్లా కేంద్రమయిన మార్కాపురం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అల్తాఫ్ హుస్సేన్ ను వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలసి దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కోరారు.నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడడంతో పట్టణ, పరిసర ప్రాంతాల్లో భూములకు విలువలు పెరిగినందున ప్రభుత్వ భూములు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అటువంటి చర్యలను కట్టడి చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.చాలామంది యువత చెడు దారిన నడవకుండా, సక్రమమైన మార్గంలో నడుచుటకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అభ్యర్థనపై స్పందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్తాఫ్ హుస్సేన్ అసాంఘిక చర్యలపై ఉక్కు పాదం మోపుతామని హామీ ఇచ్చారని తెలిపారు.




# జర్నలిస్టు హత్య ఘటన పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన గొల్లపాలెం ప్రెస్ క్లబ్

**కాకినాడ జిల్లా రూరల్,సిటిజెన్ టైమ్స్, ఏప్రిల్ 28:-**
కాజులూరు ప్రెస్ క్లబ్ మరియు ఏపీడబ్ల్యూజేఎఫ్ కాజులూరు శాఖ ఆధ్వర్యంలో చిత్తూరులో జరిగిన ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటన చాలా దారుణమని చాలా బాధాకరమైన విషయం అని కాజులూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందాల బాబి అన్నారు విధి నిర్వహణలో ఉన్న ఒక జర్నలిస్టును ఇంత దారుణంగా హత్య చేయడం బాధాకరమైన విషయమని అలాగే అడ్డొచ్చిన మరో విలేకరిని గాయపరచడం క్షమించరాని నేరమని సమాజం ప్రభుత్వం ఇలాంటి



విషయాలు చూస్తూ ఊరుకోదని దాడిలో పాల్గొన్న నేరస్తులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గొల్లపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు ఈయన వెంట కాజులూరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సాక్షి వాసురెడ్డి ఉపాధ్యక్షులు పాలిక వీరబాబు జనరల్ సెక్రటరీ చెల్లుబోయిన రాంబాబు ట్రెజరర్ కోలంక బాబి, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ సహకార్యదర్శి బొక్కారాజుతోటి రిపోర్టర్లు బి రాజు,అంజి,బుజ్జీ రెడ్డి, నాగేంద్ర కుమార్, నాని, చందాల త్రిమూర్తులు, ఓంకార్, గొల్లపల్లి గురుబాబు లు పాల్గున్నారు.


# ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?

ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?..దీనికి డిసెంబర్ సాక్ష్యంగా నిలవబోతోందా? అంటే ట్రేడ్ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి. వివరాల్లోకి వెళితే...పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ పీరియాడిక్ వార్ డ్రామా



డెనిమ్ లుక్‌లో డెనిమ్‌లో అప్రయత్నంగా స్టైల్‌తో స్టన్‌లు చేసిన ప్రకృతి పావని

-ఫౌజీ-. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఇమాన్వి





కథానాయికగా పరిచయం అవుతుండగా కీలక పాత్రల్లో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భాను చందర్, రాహుల్ రవీంద్రన్, చైత్ర జె అచర్, ప్రవీణ్ దాచారం నటిస్తున్నారు. 1932 నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ వార్ డ్రామా ఇది. ఇందులో ప్రభాస్ ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడిగా పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. దేశ భక్తి ప్రధానంగా సాగే రొమాంటిక్ వార్ యాక్షన్ డ్రామాగా దీన్ని ఓ ఫీల్ గుడ్ స్టోరీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సుదీప్ చటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. భారీ క్యాన్వాస్‌పై మునుపెన్నడూ చూడని వార్ ఎక్స్ పీరియన్స్‌ని ఈ సినిమాతో అందించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రభాస్ లుక్స్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. -సీతారామం- వంటి వార్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీని అందించిన టాలీవుడ్ మణిరత్నం అంటూ ప్రశంసలు అందుకున్న హను రాఘవపూడి ఈ మూవీని కూడా అంతకు మించిన స్థాయిలో తెరపై ఆవిష్కరిస్తున్నారు. ముందు ఈ సినిమాని ఆగస్టు 15న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ డిసెంబర్‌కే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. అదే నిజమైతే షారుక్ ఖాన్ -కింగ్-కు భారీ ఝలక్ తప్పదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. షారుక్ ఖాన్ నటిస్తున్న యాక్షన్ డ్రామా -కింగ్-. సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని డిసెంబర్ 24న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడం షారుక్‌కు చాలా అవసరం. అయితే ఇదే సమయంలో ప్రభాస్ -ఫౌజీ- రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. -ధురంధర్ 2- తరువాత సెంటిమెంట్‌లు పతాక స్థాయికి చేరడం, భారతీయుల భావోద్వేగాలకు ప్రధాన ప్రియారిటీ ఇచ్చే అవకాశం ఉండటంతో -కింగ్-కు భారీ ఝలక్ తగిలే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది.

గతంలో షారుక్ -డంకీ- టైమ్‌లో ప్రభాస్ సలార్-తో బరిలోకి దిగి విక్టరీని సాధించడం తెలిసిందే. ఈ దఫా మళ్లీ షారుక్, ప్రభాస్‌ల మధ్య ఆసక్తికరమైన పోటీ ఏర్పడే అవకాశం ఉందని, ఈ పోటీలో -ఫౌజీ-తో ప్రభాస్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ని దక్కించుకుని షారుక్‌ని వెనక్కి నెట్టి ఇండియన్ సినిమా కింగ్‌గా నిలిచే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలతో పాటు సినీ విమర్శకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ప్రభాస్ ఇండియన్ బాక్సాఫీస్ -కింగ్-గా నిలవడం లాంఛనమే.



ధనశ్రీ వర్మ గ్రేస్‌ని మినిమల్ ఇంకా స్ట్రైకింగ్ స్టైల్‌తో పునర్నిర్వచించారు

## చేతకాదన్నారు, ఇక ఆడలేనన్నారు.. వారి వల్లే ఇలా మారా: శ్రేయస్ అయ్యర్

- విమర్శలే తనను మరింత రాటుదేలేలా చేశాయన్న శ్రేయస్ అయ్యర్
- గాయం తర్వాత మళ్లీ ఆడలేనన్న వారికి సమాధానం చెప్పానన్న అయ్యర్
- షార్ట్ బాల్ బలహీనతను అధిగమించేందుకు తీవ్రంగా శ్రమించానని వెల్లడి
- ఇప్పుడు షార్ట్ బాల్ వస్తే సిక్సర్ కొట్టడమే తన లక్ష్యమన్న శ్రేయస్
- ప్రాక్టీస్‌లో 300 బంతులు ఎదుర్కొంటా.. విజయ రహస్యం చెప్పిన అయ్యర్




టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్, తనపై వచ్చే విమర్శలను, ఎగతాళిని ఎలా విజయానికి సోపానాలుగా మార్చుకున్నాడో వివరించాడు. ముఖ్యంగా షార్ట్ బాల్ ఆడటంలో తన బలహీనతపై వచ్చిన కామెంట్లే తనను మరింతగా రెచ్చగొట్టాయని, పట్టుదలతో ఆ లోపాన్ని సరిదిద్దుకున్నానని చెప్పాడు. ఒకప్పుడు తనను వేధించిన బౌన్సర్లకే ఇప్పుడు సిక్సర్లతో సమాధానమిస్తున్నానని, ఈ మార్పు వెనుక ఉన్న కఠోర శ్రమ, మానసిక దృఢత్వం గురించి అయ్యర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

జియోస్టార్ 'బిలీవ్' కార్యక్రమంలో అయ్యర్ మాట్లాడుతూ... "నువ్వు ఈ పరిస్థితుల్లో ఇది చేయలేవు, ఇది అసాధ్యం అని నా చుట్టూ ఉన్న కొందరు అనేవారు. అలాంటి మాటలు వినడం నాకు నచ్చదు. వారి మాటలు తప్పు అని నిరూపించాలని నా మనసులో నిర్ణయించుకుంటాను. ముఖ్యంగా గాయాల తర్వాత ఇలాంటి మాటలు ఎక్కువగా వినపడతాయి. నా వెన్ను గాయం తర్వాత నేను మళ్లీ మునుపటిలా ఆడలేనని కొందరు అన్నారు. ఎందుకు ఆడలేను అని నన్ను నేను ప్రశ్నించుకున్నా. వారి మాటలనే సవాలుగా తీసుకుని, మరింత కష్టపడి తిరిగి వచ్చాను" అని అయ్యర్ వివరించాడు.

షార్ట్ బాల్ బలహీనతపై వచ్చిన విమర్శల గురించి అయ్యర్ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. "నా షార్ట్ బాల్ సమస్యను ఎప్పటికీ సరిచేసుకోలేనని చాలామంది అన్నారు. ఆ మాటలే నన్ను రెచ్చగొట్టాయి. దానిపై తీవ్రంగా దృష్టి సారించాను. గతంలో షార్ట్ బాల్ పడితే సింగిల్ తీయడానికో, బంతిని కిందకి ఆడటానికో ప్రయత్నించేవాడిని. కానీ ఇప్పుడు నా ఆలోచనా విధానం మారింది. బంతి నా జోన్‌లో పడితే నేరుగా సిక్సర్ కొట్టడమే. దీనికోసం నా చిన్నప్పటి కోచ్ ప్రవీణ్ ఆమ్రే, అలాగే అభిషేక్ నాయర్‌తో చర్చిస్తాను" అని అయ్యర్ తెలిపాడు.

తన అద్భుతమైన ఫామ్ వెనుక ఉన్న ప్రాక్టీస్ రహస్యాన్ని కూడా అయ్యర్ పంచుకున్నాడు. "ఇప్పుడు నేను ప్రాక్టీస్‌లో సుమారు 50 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేస్తూ, 300కు పైగా బంతులను ఎదుర్కొంటున్నాను. సైడ్ ఆర్మ్ త్రోల కంటే నిజమైన బౌలర్లను ఎదుర్కోవడం వల్ల నా కదలికలు మెరుగవుతున్నాయి. బౌలర్ బంతి వేయడానికి ముందు సరైన పొజిషన్‌లోకి రావడానికి ప్రయత్నిస్తాను. ఏబీ డివిలియర్స్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్లలో ఈ రిథమ్ కనిపిస్తుంది. నేను కూడా అదే అలవర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాను" అని తన విజయ రహస్యాన్ని అయ్యర్ వెల్లడించాడు.

## అండర్-17 రెజ్లర్లపై వేటు.. రెజ్లింగ్ సమాఖ్య కఠిన ఆంక్షలు






మహారాష్ట్రలో జరుగుతున్న నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఒకే అండర్- 17 మహిళా రెజ్లర్ పేరు మీద రెండు వేర్వేరు రాష్ట్రాల బర్త్ సర్టిఫికెట్లు ఉండటంతో భారత రెజ్లింగ్ సమాఖ్య (WFI) ఆమెపై వేటు వేసింది. రూల్స్ కి విరుద్ధంగా వ్యవహరించినందుకు ఆమెను పోటీల నుంచి తప్పిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే మధ్యప్రదేశ్ తరపున మహిళల 57 కేజీల విభాగంలో పోటీ చేస్తున్న ఒక యంగ్ రెజ్లర్ వయస్సు, జనన ధృవీకరణ పత్రాల విషయంలో తీవ్ర వ్యత్యాసాలు కనిపించడంతో ఆమెను అనర్హురాలిగా ప్రకటించారు.

**అసలేం జరిగింది?:**


మొదటి సర్టిఫికెట్ (మధ్యప్రదేశ్): ఇందులో పుట్టిన తేదీ ఆగస్టు 26, 2010 అని ఉంది. కానీ, దీనిని పుట్టిన పదేళ్ల తర్వాత, అంటే నవంబర్ 16, 2021న జారీ చేసినట్లుగా ఉంది. ఇంత ఆలస్యంగా సర్టిఫికెట్ తీసుకోవడంపై అధికారులకు అనుమానం వచ్చింది.

రెండవ సర్టిఫికెట్ (రాజస్థాన్): తండ్రిని వివరణ కోరగా, ఆయన రాజస్థాన్‌కు చెందిన మరో సర్టిఫికెట్‌ను సమర్పించారు. ఇందులో రిజిస్ట్రేషన్ తేదీ సెప్టెంబర్ 1, 2010 అని ఉండగా, దీనిని ఏప్రిల్ 2025లో జారీ చేసినట్లు రికార్డుల్లో ఉంది.

**అధికారుల సీరియస్ యాక్షన్:**

రెండు వేర్వేరు రాష్ట్రాల నుంచి సర్టిఫికెట్లు ఉండటంపై కుటుంబ సభ్యులు వింత వాదనను వినిపించారు. తాము రాష్ట్రం మారినప్పుడు ఆ రాష్ట్రం తరపున ఆడేందుకు వీలుగా కొత్త సర్టిఫికెట్ తీసుకున్నామని వారు చెప్పుకొచ్చారు. కానీ అసలు రికార్డులను తనిఖీ చేయకుండా రెండో రాష్ట్రం సర్టిఫికెట్ ఎలా ఇస్తుందని WFI అధికారులు ప్రశ్నించారు. దీంతో క్రీడల్లో వయస్సు రీత్యా మోసాలకు పాల్పడకుండా ఉండేందుకు WFI కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. రికార్డుల్లో స్పష్టత లేకపోవడంతో సదరు రెజ్లర్‌ను తక్షణమే పోటీల నుంచి తొలగించారు.

## వైభవ్ గురించి మనుబాకర్‌కు ప్రశ్న.. నెటిజన్ల అసహనం






క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ గురించి భారత స్టార్ షూటర్ మను బాకర్‌ను మీడియా ప్రశ్నించింది. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 75వ వార్షికోత్సవంలో మను పాల్గొంది. ఈ సందర్భంగా వైభవ్ సాధిస్తోన్న విజయాల గురించి ప్రస్తావించడంపై నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకీ విషయం ఏంటంటే..?

చిన్నవయసు నుంచే షూటింగ్‌లో రాణిస్తోన్న మనుబాకర్ ( .. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలను సాధించిన తొలి షూటర్‌గా రికార్డు సొంతం చేసుకుంది. ఇప్పుడు వైభవ్ కూడా 15 ఏళ్ల వయసులోనే క్రికెట్‌లో అదరగొడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే వార్షికోత్సవంలో అనూహ్యంగా మను వద్ద వైభవ్ గురించి మీడియా ప్రస్తావన తీసుకొచ్చింది. దీనికి ఆమె ఎంతో సంయమనంతో సమాధానం ఇచ్చింది. "మనకున్న మెంటార్‌షిప్ బాగుంటే.. మన చుట్టూ ఉన్న సహవాసం బాగుంటే.. వయసు అనేది ఒక నంబర్ మాత్రమే. టాలెంట్‌కు వయసుతో పని లేదు. కొందరు 60ల్లోనూ అద్భుతాలు చేస్తుంటారు. ఆరేళ్ల వయసులోనూ అబ్బురపరిచేవారున్నారు. అతడి చుట్టూ ఉన్నవారు అతడికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే.. భవిష్యత్తులో పెద్ద స్టార్ అవుతాడు" అని ఆమె స్పందించింది.అయితే ఆమె ఓపిగ్గా సమాధానం ఇచ్చినప్పటికీ.. నెటిజన్లకు మాత్రం ఆమెను అడిగిన ప్రశ్న నచ్చినట్టుగా లేదు. క్రికెట్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ.. మిగతా క్రీడలను ఆ స్థాయిలో పట్టించుకోవడం లేదంటూ వారు అసంతృప్తి వ్యక్తంచేశారు. "ఆమె ఒక ఒలింపిక్ పతక విజేత. ఆమెను అలా అడగడం అంటే ఆమె విజయాలను పట్టించుకోకపోవడమనే అర్థం. ఇతర క్రీడాకారుల గురించి క్రికెటర్లను చాలా అరుదుగా మాత్రమే అడుగుతుంటారు. యువ షూటర్ల గురించి గురించి ఎప్పుడైనా అడిగారా..?" అని ప్రశ్నించారు.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776